## ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం..

నిజామాబాద్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు అప్రజాస్వామికమని తెలంగాణ జాగృతి నాయకులు మండిపడ్డారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ శుక్రవారం నిజామాబాద్‌లోని ధర్నా చౌక్‌లో జాగృతి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జాగృతి నాయకులు బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ జాగృతి జిల్లా మాజీ కన్వీనర్ లక్ష్మీనారాయణ భరద్వాజ్, షెహజాదా రెహాన్ అహ్మద్ మాట్లాడుతూ మహిళా అని కూడా చూడకుండా ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కవిత అరెస్టు చట్ట విరుద్ధమని అన్నారు. అరెస్టు సమయంలో ఈడీ అధికారులు నిబంధనలు పాటించలేదని తెలిపారు. అంతే కాకుండా రాత్రిపూట మహిళను అరెస్టు చేయడం దుర్మార్గమని, న్యాయమూర్తి నుంచి వారెంట్ తీసుకోకుండా మహిళను అరెస్టు చేయడం చట్ట విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :29 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: ఆదివారం 17-03-2024 | పేజీలు:4 వెల: 2.00


# రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు





హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్‌కన్నెర్ర చేసింది. అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆందోళన చేశారు. డిపోల ముందు బీఆర్ఎస్ కార్యకర్తలు బస్సు బైఠాయించారు. మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు. వెయ్యి మంది మోదీలు, రేవంత్‌లు వచ్చినా భయపడేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి మచ్చలేకుండా ఎమ్మెల్సీ కవిత బయటకు వస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు రోడ్లపై బైఠాయించారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. నిజామాబాద్ పట్టణంలో జడ్పీ చైర్మన్ విఠల్ రావు ధర్నాలో ఉన్నారు. సిద్దిపేట పాత బస్టాంట్ చౌరస్తాలో బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నా చేశారు. మోదీ కేడీ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నిర్మాణం గంగాధర మండల కేంద్ర బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆదిలాబాద్‌లో వ్యాపార, వాణిస్య సముదాయాలు సంపూర్ణంగా బంద్ పాటిస్తున్నాయి. ఇక కవిత అరెస్టుకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మీర్‌పేటలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు.. మోదీ డౌన్‌లోడ్ అంటూ నినాదాలు చేశారు. బోరబండ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరసనలతో హోరెత్తించారు. ఇల్లందు పట్టణంలో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన ర్యాలీ. కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. అశ్వారావుపేట రింగురోడ్డు సెంటర్‌లో పార్టీ నాయకులు ధర్నా చేశారు.

# రౌస్ అవెన్యూ కోర్టు ముందుకు కవిత



న్యూఢిల్లీ,మార్చి16: ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి ఎదుట ఈడీ అధికారులు హాజరుపరిచారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్న అధికారులు.. రాత్రి సమయంలో ఢిల్లీ తరలించారు. రాత్రంతా ఈడీ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న కవితను.. శనివారం ఉదయం 11 గంటల సమయంలో.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో.. జస్టిస్ ఎంకె నాగ్ పాల్ బెంచ్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు కోర్టు ప్రాంగణంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. లిక్కర్ కేసులో అరెస్టయిన ఎమ్మెల్సీ కవితకు ఉదయం ఈడీ కార్యాలయంలో వైద్య పరీక్షలు చేశారు. శుక్రవాం మధ్యాహ్నం హైదరాబాద్ లోని కవిత నివాసంలో మొదట ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనంతరం రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. కవిత నివాసానికి చేరకుని కొంతసేపు సోదాలు చేసి ఆమెను విచారించింది. అనంతరం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆమెను అరెస్టు చేశారు. భారీ భద్రత నడుమ కవితను ఢీల్లీలోని ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లారు. అయితే తనపై తప్పుడు కేసు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈడీ తనను చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిందని చెప్పారు. అక్రమ అరెస్టుపై న్యాయ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. లిక్కరు కేసు ఒక కట్టుకథ అన్నారు. భారీ భద్రత నమడుమ ఈడీ అధికారులు ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆమె మీడియాతో అన్నారు. మరోవైపు కవిత తరపున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి, మోహిత్ రావు వాదనలు వినిపించనుండగా.. ఈడీ తరపున స్పెషల్ పీపీ ఎస్‌కే మట్టా, ఈడీ స్పెషల్ కౌన్సిల్ జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించనున్నారు. ఇక కవితకు మద్దతుగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కోర్టుకు వచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ శుక్రవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రంతా ఈడీ కార్యాలయంలోనే ఉన్న ఆమెకు శనివారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యుల బృందం ఈడీ కార్యాలయానికి చేరుకుని కవితకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అక్కడి నుంచి వైద్యుల బృందం వెళ్లిపోయింది. తర్వాత కవితను ఈడీ అధికారులు రౌస్ ఎవెన్యూ కోర్టుకు తరలించారు. కవితను విచారించేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరనున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ ద్వారా బినామీ పేర్లతో అక్రమార్జన చేశారని ఆమెపై అభియోగాలు. అయితే, ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించి అరెస్ట్ చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అటు, ఈడీ కార్యాలయం, రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రాంగణంలో కేంద్ర బలగాలు, పోలీసులు భారీగా మోహరించారు. ఈడీ కార్యాలయానికి బీఆర్ఎస్ శ్రేణులు సైతం భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడ ఆందోళనకర వాతావరణం నెలకొంది.

# సీఏఏకు వ్యతిరేకంగా 237 పిటిషన్లు




న్యూఢిల్లీ,మోదీ సర్కార్ తీసుకొచ్చిన 'పౌరసత్వ సవరణ చట్టం' (సీఏఏ) అమలులోకి తీసుకురావాలని కోరుతూ సుప్రీంకోర్టులో 237 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇండియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) తదితర పిటిషన్‌దారులు సీఏ నోటిఫికేషన్‌లోని పలు నిబంధనలను కోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్లు అన్నింటిపైనా ఈ నెల 19న ఒకేసారి విచారణ జరపడానికి సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ అంగీకరించారు.

సీఏపై అమెరికా వ్యాఖ్యలు కల్పితం

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలుపై అమెరికా వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అమెరికా వ్యాఖ్యలను భారత్ తిరస్కరిస్తూ..ఘాటుగా స్పందించింది. 'సీఏఏ అమలుకు సంబంధించి అమెరికా చేసిన ప్రకటన కల్పితం. అనవసరమైందని మేం కోరుకుంటున్నాం. దేశ విభజన అనంతరం చరిత్రపై పరిమిత జ్ఞానం ఉన్నవారు మాకు ఉపన్యాసాలు ఇవ్వొద్దు' అని భారత విదేశాంగ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రసారం చేసింది. సీఏఏ నోటిఫికేషన్‌పై తాము ఆందోళన చేస్తామని.. మత స్వేచ్ఛ, చట్టాల ప్రకారం అన్ని వర్గాల వారికి సమానంగా చూడటం ప్రజాస్వామ్య మూల సూత్రమని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ గురువారం జరిగింది.

సీఏ మొబైల్ యాప్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టం కింద పౌరసత్వం కోసం దరఖాస్తు కోసం ప్రత్యేకంగా ఓ మొబైల్ యాప్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆవిష్కరించింది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి కానీ, indiancitizenship.nic.in వెబ్‌సైట్ ద్వారా కానీ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీఏఏ-2019 మొబైల్ యాప్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని హోం మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ చట్టం ప్రకారం అర్హులు పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న ఓ పోర్టల్‌ను గతంలోనే ప్రారంభించిన సంగతి తెలిసిందే. సీఏఏ అమలు కోసం నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సోమవారం నోటిఫై చేసింది.

# ఇడి సమన్లపై కోర్టుకు కేజ్రీవాల్




న్యూఢిల్లీ,మార్చి16: ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజీవ్రాల్ కు బెయిల్ మంజూరు అయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్ల కేసులో ముఖ్యమంత్రి కేజీవ్రాల్ శనివారం దేశ రాజధానిలోని కోర్టుకు హాజరయ్యారు. నగరంలోని రౌస్ అవెన్యూ కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తు, రూ. 15 వేల బాండ్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి కేజీవ్రాల్ కోర్టుకు హాజరుకావడం ఇదే తొలిసారి. చివరి విచారణలో, అతను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణలో పాల్గొనాలని తమ సమన్లను ధిక్కరించినందుకు కేజీవ్రాల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండు ఫిర్యాదులు దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ శనివారం కోర్టు ముందు హాజరయ్యారు. ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది. రూ.15000 బాండ్, రూ.లక్ష పూచీకత్తుతో న్యాయస్థానం దీన్ని మంజూరు చేసింది. అనంతరం న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి కేజీవ్రాల్ వెళ్లిపోయారు. మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం కేజీవ్రాల్‌కు ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు ఈడీ సమన్లు పంపిన విషయం తెలిసిందే. వాటిని ఆయన తిరస్కరించారు. ఈ క్రమంలోనే గత నెల ఈడీ కోర్టులో ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పుడు విచారణ జరిపిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 17న కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆ సమయంలో అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున వర్చువల్‌గా హాజరైన సీఎం.. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఈ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే ఈడీ ఆయనకు మరిన్ని సమన్లు జారీ చేసింది. చివరిసారిగా మార్చి 4న విచారణకు రావాలని పిలవగా.. సీఎం గైర్హాజరయ్యారు. అయితే, విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈడీకి సమాధానం పంపారు. మార్చి 12 తర్వాత వర్చువల్‌గా హాజరవుతానని షరతు విధించారు. దీంతో ఈడీ మరోసారి కోర్టును ఆశ్రయి ంచగా.. మార్చి 16వ తేదీన తప్పనిసరిగా తమ ఎదుట హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. దానిలో భాగంగానే ఈ రోజు ఆయన న్యాయస్థానానికి వచ్చారు. కేజీవ్రాల్‌పై మోపిన అభియోగాలు బెయిల్ పొందడానికి అవకాశం ఉన్న సెక్షన్లని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈడీ చేసిన రెండు ఫిర్యాదుల్లో ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. అనంతరం న్యాయమూర్తి అనుమతితో సీఎం కోర్టు నుంచి వెళ్లిపోయారు.

### తిరుమలలో బ్రేక్ దర్శనాలకు బ్రేక్

తిరుమల,కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం కోసం వచ్చే సామాన్యుల కోసం మరింత సమయం దక్కనుంది. స్వామివారిని దర్శించుకోవడానికి మాత్రం వివిధ మార్గాలున్నాయి. సర్వదర్శనం, ఉచిత దర్శనం, స్పెషల్ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనం ఇలా పలు మార్గాల్లో వెంకన్నను దర్శనం చేసుకుంటారు. అయితే తాజాగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు బ్రేక్ వేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.

# కోడ్ రాకముందే బీజేపీని గెలిపించేందుకు ప్రజలు డిసైడ్



హైదరాబాద్,ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ప్రజలు తమ ఫలితం నిర్ణయించేశారన్నారు ప్రధాని మోదీ. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ దుష్టపాలనలో తెలంగాణ రాష్ట్రం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయి. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయింది. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. ఇప్పుడు ఈ రాష్ట్రం కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్లిందన్నారు. కాంగ్రెస్ దుర దృష్టి అంతా.. తెలంగాణపై ఉందన్నారు. తెలంగాణను నాశనం చేయడానికి కాంగ్రెస్‌కు ఐదేళ్లు కూడా పట్టదన్నారు. తెలంగాణను కాంగ్రెస్ ఎప్పుడూ అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనతో మోసం, దోపిడీ తప్ప ఏదీ లేదన్నారు. కాంగ్రెస్ చెప్పిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. గరీబీ హఠావో అనే నినాదం ఇచ్చిన కాంగ్రెస్ .. పేదరికాన్ని తొలగించిందా ? అని ప్రశ్నించారు మోదీ. భారత్‌లో మోదీ వచ్చాక.. మార్పు వచ్చిందన్నారు. మోదీకి ప్రజలు తమకు సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. మార్పుకు ఒకే ఒక గ్యారంటీ ఉందని.. అదే మోదీ గ్యారంటీ అన్నారు.. ప్రధాని. పదేళ్లలో దేశంలో తొలిసారిగా.. పేదలకు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ అయ్యిందన్నారు. పేదలకు మంచినీరు, ఉచిత విద్యుత్, ఫ్రీ వ్యాక్సిన్.. చేరాయన్నారు. అందుకే అన్ని చోట్ల కూడా కమలం వికసించేలా తెలంగాణ ప్రజలు.. ఓట్లు వేసి గెలిపించాలన్నారు."భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవు. ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైంది. మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు" అని మోదీ తెలిపారు.

### వందరోజుల్లో ప్రజా సంక్షేమం లక్ష్యంగా సాగాం

ఖమ్మం,పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతోందని, మళ్లీ కాంగ్రెస్‌దే విజయమని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కూసుమంచిలో సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వేసవికాలంలోనే శంకుస్థాపన చేసిన రోడ్లు పూర్తి చేయాలన్నారు. అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని.. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం..బ్లాక్ మెయిల్ రాజకీయాలు



హైదరాబాద్,మార్చి16: బిఆర్ఎస్ చీఫ్, మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవితని మోడీ ప్రభుత్వం ఈడీనీ అడ్డంపెట్టుకొని చేసిన అక్రమ అరెస్ట్ అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. దీన్ని బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణలో బిజెపి కుటిల ఎత్తుగడలకు తలొగ్గకుండా, విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారితో ఎన్నికల పొత్తుకు సమ్మతించకుండా, అదేస్థాయిలో ఉన్న బిజెపి-కాంగ్రెస్ వ్యతిరేక లౌకిక జాతీయ పార్టీ అయిన బీఎస్పీ తో పొత్తుకు చేతులు కలిపిన కొన్ని గంటల్లోనే మోడీ బ్లాక్మెయిల్ పాలిటిక్స్ కు తెర తీశాడని ఆయన ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడం తప్ప మరొకటి కాదన్నారు. ఇలాంటి అక్రమ అరెస్ట్ ల తో అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. బెదిరితే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఈ దుశ్చర్య కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుదుర్చుకున్న లోపాయకారి ఒప్పందంలో భాగమేనని ఆయన వెల్లడించారు. ఈడీతో బిజెపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేయించిన ఈ అక్రమ అరెస్ట్ ను తమ ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించి ఈ రెండు దోపీడీ దొంగల పార్టీలకు రేపు జరగబోతున్న భారత పార్లమెంట్ ఎన్నికల్లో తిరగబడి ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. దేశంలో మోడి పాలన నాటి నాజీల నియంతృత్వం కన్నా ఘోరంగా ఉందని మండిపడ్డారు. మొన్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా, నిన్న హేమంత్ సోరెన్, నేడు కల్వకుంట్ల కవిత, రేపు నువ్వో నేనో అన్నారు. అందుకే తెలంగాణ సమాజం, యావత్తు దేశం బీజేపీ-కాంగ్రెసులను తక్షణమే తిరస్కరించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. అయితే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కవితకు ముడుపులు ముట్టినట్లు ఈడీ వద్ద సాక్ష్యాలున్న ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రవీణ్ కుమార్ 2023లో ట్వీట్ చేసినట్లు కాంగ్రెస్ ఫ్యాన్స్ గుర్తుచేస్తున్నారు. బిజెపితో కెసిఆర్ చీకటి ఒప్పదం కుదుర్చుకున్నారని ఆరోపించినట్లు చెబుతున్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోగానే అరెస్టును ఖండిస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. పొత్తుతో ప్రవీణ్ భావజాలం మారిందని విమర్శలు గుప్పించారు.

## సంపాదకీయం

ఆదివారం 17-03-2024

# ప్రాంతీయ పార్టీలతోనే బీసీలకు న్యాయం

కులగణన అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జనగణనతో పాటు కులగణన చేపట్టాలనే డిమాండూ ఊపందుకుంటున్నది. ఒక్కో రాష్ట్రం, సమాజంలో అణగారిన ఒక్కో వర్గం తమ గొంతును బలంగా వినిపిస్తోంది. ముక్తకంఠంతో కేంద్రాన్ని నిలదీస్తోంది. అయినా కేంద్ర ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం కనిపించని దుస్థితి. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీలను మోసం చేయాలని చూస్తున్నది. కులగణన పార్టీ ఆ పార్టీ రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్నది. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి, తెలంగాణ సామాజిక, రాజకీయ, ఆర్థిక సర్వే నిర్వహించామని అసెంబ్లీలో తీర్మానం చేసింది. అయినా అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ కాలయాపన చేస్తోంది. ఇది అట్టడుగువర్గాల ఆకాంక్షలను, ఆశలను నీరుగార్చే ప్రయత్నమే. అసలు అణగారిన వర్గాలు ఎందుకింత పట్టుబడుతున్నాయి? అయినా కేంద్రం ఎందుకు ససేమిరా అంటున్నది? కులగణన ఫలితంగా ఆయా వర్గాలకు ఒనగూరే ప్రయోజనాలేమిటి? కేంద్ర ప్రభుత్వానికి వాటిల్లే నష్టమేమిటి? అన్నవే అసలు ప్రశ్నలు. వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు, లోతుగా తర్కించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. అప్పుడు గానీ కులగణన డిమాండ్ వెనుక ఉన్న ఆంతర్యం, ఆకాంక్షలను చిదిమేయడం వెనుక దాగిన కుట్రలు తేటతెల్లం కావు. వాటిని సంక్షిప్తంగానైనా వివరించాలన్నదే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశం.కుల గణన ఎ ఇక నేడు దేశంలోని ఓబీసీల అధ్వాన్నస్థితికి, అవకాశాల లేమికి దేశాన్ని సుదీర్ఘకాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీనే కారణం. ఇప్పటికీ కాంగ్రెస్ అదే మోసపూరిత వైఖరిని ప్రదర్శిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన ప్రకటించారు. చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చింది. కానీ, అధికారం తర్వాత మాటమార్చింది. కులగణన చేపట్టకుండా తెలంగాణ సామాజిక ఆర్థిక, రాజకీయ సర్వేను నిర్వహించామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలను తప్పుదోవ పట్టిస్తున్నది కాంగ్రెస్ సర్కార్.ప్రపంచంలో ఎక్కడా లేనిది, భారతావనికి మాత్రమే పరిమితమైనది, పుట్టుకకు ముందే నిర్ణయమయ్యేది, పుడమిలో కలిసినా మారనిది కులం. సమాజ పరిణామ క్రమంలో వృత్తుల మూలంగా, శ్రమ విభజన ఫలితంగా పురుడుపోసుకున్నది కులం. భారతీయ సమాజం పురోభివృద్ధికి, స్వయం సమృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో వెన్నెముకగా నిలిచినది కులం. అదంతా గతం. అయినా అదే చారిత్రక సత్యం. యాంత్రిక విప్లవంతో కులవృత్తులు చెదిరిపోయాయి. వాటి ప్రాభవం మసకబారింది. కొత్త పెట్టుబడిదారీ వ్యవస్థలు వేళ్లూనుకుంటున్నాయి. ఈ నయా అభివృద్ధి నమూనాలో ఆర్థికంగా బలోపేతమైన సామాజికవర్గాలదే ఆధిపత్యం. అణగారిన వర్గాలు మరింతగా అణచివేతకు గురవుతుండగా, ఆధిపత్య వర్గాలు సంపదను పోగుచేసుకుంటూ మరింత బలపడుతున్నాయి. ఈ వైరుధ్యమే ప్రస్తుత కులగణన డిమాండ్‌కు మూలకారణం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ ఫలాలు, విద్య, ఉపాధి అవకాశాలను ఓబీసీల్లో ప్రాబల్యం పొందిన వర్గాలే అనుభవిస్తున్నాయనేది చేదు వాస్తవం.ఓబీసీలోని అనేక ఉపకులాలు మరింత నిరాదరణకు గురవుతున్నాయనేది అనేక కమిటీలు తేల్చి చెప్పిన నిష్ఠూర సత్యం. ఫలితంగానే అవకాశాలు మృగ్యమై.. ఆర్థిక చేయూత కరువై.. అభివృద్ధికి దూరంగా విసిరివేసిన అణగారిన వర్గాలు, ముఖ్యంగా ఇప్పటివరకు కొద్దోగొప్పో అభివృద్ధి ఫలాలను అనుభవించి ఆర్థికంగా ఎదిగిన బీసీల్లో ప్రాబల్య శక్తులు ఇప్పుడు తమ గొంతు విప్పుతున్నాయి. కొన్ని వర్గాల సంపదలో తమ వాటా కోసం, స్థలాల కోసం ముక్తకంఠంతో నిలదీస్తున్నాయి. కులగణనతోనే తమ ఆకాంక్షలు నెరవేర్చుకోవచ్చని, తమ బలాన్ని చాటుకోవచ్చని ఆశిస్తున్నాను. అందుకే బీసీ కులగణనకు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అయితే ఓబీసీల జనాభా గణనపై పూర్తి అధికారాలను కల్పించే బిల్లుకు ఇటీవల పార్లమెంట్ ఆమోదం తెలపడంతో మరోసారి కులగణన అంశం చర్చగా మారిపోయింది. అనేక జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు సైతం కులాల వారిగా జనగణన చేయాలనే వాదాన్ని బలంగా వినిపిస్తున్నాయి.తొలిసారిగా దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం 1872లో జనాభాను బ్రాహ్మణ, క్షత్రియ, రాజ్‌పుత్‌తో పాటు కులవృత్తుల వారిగా వర్గీకరించడంతో పాటు స్థానిక క్రైస్తవులను, ఆదివాసీ తెగలను పేర్కొన్నారు. 1901 నాటి జనగణనలో 1,642 కులాలను, 1931లో 4,147 కులాలను పేర్కొన్నారు. 1941లో రెండో ప్రపంచ యుద్ధం వల్ల కులగణన మధ్యలోనే నిలిచిపోయింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతి పదేండ్లకోసారి జనగణనను కేంద్రం చేపడుతున్నా అందులో ఎస్సీ, ఎస్టీ కులాల కోసం మాత్రమే సేకరిస్తూ వస్తున్నారు. కులగణన చేపట్టే విషయంపై జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు ఆది నుంచీ ద్వంద్వ వైఖరిని అనుసరిస్తున్నాయి.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం గొంతు విప్పడం.. అధికారంలోకి వచ్చిన తర్వాత కమీషన్లను ఏర్పాటు చేసి, ఆపై విస్మరించడం పరిపాటిగా మారింది. ఎట్టకేలకు 2011లో మొత్తంగా 46 లక్షల కులాలు, ఉపకులాలు, గోత్రనామాల ఆధారంగా వారిగా జనాభా లెక్కలను సేకరించిన అప్పటి సాంకేతిక కారణాలతో ఆ నివేదికను తొక్కిపెట్టింది కాంగ్రెస్ సర్కార్. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ సర్కారు ఆది నుంచీ కులగణనను, రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నది. ఈ సందర్భంగా గతంలోనూ, ఇప్పుడూ అనేక సందర్భాల్లో బాహాటంగా ప్రకటించారు.బీసీలకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలను తీసుకుంటున్నది కూడా. నాడు మండల్ కమీషన్ అమలును వ్యతిరేకించింది. నేడు కులాల వారీగా సమగ్ర వివరాలను సేకరిస్తే సమాజంలో చీలికలు ఏర్పడి, ఆయా వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తే సాకులు చెబుతూ కులగణనను నిరాకరిస్తూ ఉండటం. మరో ఎస్సీ, ఎస్టీల లెక్కలను సేకరించడం విడ్డూరం.దేశంలో మొత్తం లక్షల సంఖ్యలో కులాలు, ఉపకులాలున్నాయని, ఒక ప్రాంతంలో ఓసీలుగా, ఉన్నవారు మరో రాష్ట్రంలో బీసీలు, ఎస్టీలుగా ఉన్నారని, వాటి జనగణన అసాధ్యమని అసంబద్ధ వాదనలను వినిపిస్తుండటం ఆక్షేపణీయం. అయితే కులగణనకు జాతీయ పార్టీలు ఇంతగా ససేమిరా అనడానికి ప్రధాన కారణం వేరే చెప్పనక్కర్లేదు. కులాల వారీగా జనగణన నిర్వహించినప్పుడు ఓబీసీల ప్రాబల్యం పెరగడంతో పాటు, ప్రస్తుత రిజర్వేషన్ల పరిమితిని కూడా పెంచాలనే డిమాండ్ వస్తుందని.. విద్య, ఉపాధి, రాజకీయాల్లో అగ్రవర్ణాల అవకాశాలకు గండిపడుతుందనేది వాటి భయం. అదే సత్యం.2017లో ఏర్పాటు చేసిన రోహిణి కమీషన్ తన నివేదిక ద్వారా 97 శాతం ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా రిజర్వేషన్ల ఫలాలు కేవలం 25 బీసీ ఉపకులాలకే మెరుగుపడుతున్నాయని తేల్చిచెప్పింది. 2,633 ఓబీసీ కులాలు రిజర్వేషన్ల ఫలాలు పొందడం లేదు, 983 కులాలకు అసలు ప్రాతినిధ్యమే లేకుండా పోయిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఓబీసీలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్న 27 శాతం రిజర్వేషన్లను మొత్తంగా 4 సబ్‌లు క్యాటగిరీలుగా విభజించాలని చెప్పింది. అప్పుడే న్యాయం జరుగుతుందని చెప్పింది.ఇప్పటికైనా కేంద్రం కులగణన చేపట్టాలె. సబ్బండ బీసీ సంఘాలు ఆ దిశగా డిమాండ్ చేయాలి. కేంద్రం మెడలు వంచాలె. హక్కులను సాధించుకోవాలె. వాటాను తేల్చుకోవాలె. అన్నిటికంటే ముఖ్యంగా సమాజంలో 52 శాతంగా ఉన్న బీసీ కులాల అభ్యున్నతే దేశ ప్రగతి అనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

# ఒకే దేశం.. ఒకే ఎన్నికకు 19 పార్టీలు నో




న్యూఢిల్లీ :ఏకకాల ఎన్నికలపై రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ప్యానెల్‌కు తమ అభిప్రాయాన్ని తెలిపిన 47 రాజకీయ పార్టీలలో 32 ఈ ఆలోచనకు మద్దతునివ్వగా 15 పార్టీలు వ్యతిరేకించాయి. ఈ మద్దతిచ్చిన పార్టీలలో రెండు మాత్రమే జాతీయ పార్టీలు. బీజేపీ, కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్పీపీ), ఇది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో భాగమైనది. ఎన్నికల సంఘం గుర్తించిన మిగిలిన నాలుగు జాతీయ పార్టీలు కాంగ్రెస్, సీపీఐ(ఎం), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఏకకాల ఎన్నికలను వ్యతిరేకించాయి.ప్యానెల్ మొత్తం 62 రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాన్ని కోరింది. 18 పార్టీలతో వ్యక్తిగతంగా సంప్రదింపులు జరిపింది. బీజేపీ, ఎన్పీపీ కాకుండా, ఏకకాల ఎన్నికలకు మద్దతిచ్చిన పార్టీలలో అన్నాడీఎంకే, బీజేపీ మిత్రపక్షాలు ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏజేఎస్‌యూ), అప్నాదళ్ (సోనీలాల్), అస్సాం గణ పరిషత్, లోక్ జనశక్తి పార్టీ (ఆర్), నేషనల్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (నాగాలాండ్), సిక్కిం క్రాంతికారి మోర్చా, మిజో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ ఆఫ్ అస్సాం, ఇటీవల ఎన్డీఏ గూటికి వచ్చిన జేడీయూ, బిజు జనతా దళ్ (బీజేడీ), శివసేన (ఒక వర్గం ఎన్డీఏలో ఉంది), అకాలీదళ్ పార్టీలు ఉన్నాయి.ఏకకాల ఎన్నికలను వ్యతిరేకించిన పార్టీలలో నాలుగు జాతీయ పార్టీలే కాక, డీఎంకే, ఏఐయూడీఎఫ్, టీఎంసీ, ఎంఐఎం, సీపీఐ, నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్పీఎఫ్), సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) మొదలైన ప్రధాన పార్టీలున్నాయి. వైసీపీ, టీడీపీ, బీఆర్ఎస్, ఐయుఎంఎల్, నేషనల్ కాన్ఫరెన్స్, జేడీఎస్, జార?ండ్ ముక్తి మోర్చా, కేరళ కాంగ్రెస్ (ఎం), ఎన్సీపీ, ఆర్జేడీ, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ), ఆర్ఎల్డీ పార్టీలు తమ అభిప్రాయాన్ని వెల్లడించలేదు.

ప్రాథమిక ఎన్నికల సూత్రాలకు వ్యతిరేకం: టీఎంసీ

2024 జనవరి 11న తన ప్రతి స్పందనన తెలిపిన టిఎంసి "ఒక దేశం, ఒకే ఎన్నిక" రాజ్యాంగ, నిర్మాణపరమైన చిక్కులను ప్రశ్నించింది. రాజ్యాంగం సమాఖ్య నిర్మాణానికి, "ప్రాథమిక ఎన్నికల సూత్రాలకు" వ్యతిరేకంగా పేర్కొంది. రాష్ట్రాలను ముందస్తు ఎన్నికలకు బలవంతం చేయడం రాజ్యాంగ విరుద్ధం, రాష్ట్ర సమస్యల అణిచివేతకు దారితీస్తుందని పేర్కొంది.

జాతీయ పార్టీలతో రాష్ట్ర స్థాయి పార్టీలు పోటీ పడలేవు: ఎస్పీ

సమాజ్ వాదీ పార్టీ (ఎస్పీ) జనవరి 11న తన స్పందనను పంపి, ఫిబ్రవరి 6న ప్యానెల్‌ను కలిసి అభిప్రాయాన్ని తెలిపింది. ఏకకాల ఎన్నికలు ప్రాంతీయ సమస్యలపై జాతీయ సమస్యలకు దారితీస్తాయని కూడా పేర్కొంది. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్ర స్థాయి పార్టీలు ఎన్నికల వ్యూహం, వ్యయంలో జాతీయ పార్టీలతో పోటీ పడలేవని పార్టీ పేర్కొంది.

ఎన్నికల ప్రజాస్వామ్యం బలహీనమైన పరిశీలనలకు లోబడి ఉండకూడదు: ఎంఐఎం

ఎంఐఎం 2024 జనవరి 15 లేఖలో, ఫిబ్రవరి 14న వ్యక్తిగతంగా తన స్పందనను తెలిపింది. అటువంటి "ప్రాథమిక మార్పు"ను చేర్చడానికి రాజ్యాంగ అనుమతిని ప్రశ్నించింది. ఎన్నికలు కేవలం లాంఛనాలు కాదని, ఓటర్లను రబ్బరు స్టాంపులుగా పరిగణించరాదని పేర్కొంది. ఎన్నికల ప్రజాస్వామ్యం బలహీనమైన పరిశీలనలకు లోబడి ఉండకూడదని పేర్కొంది.

రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని దెబ్బతీస్తుంది : ఆప్

ఆప్ ఈ ఏడాది జనవరి 18న ప్యానెల్‌కు తన ప్రతి స్పందనను సమర్పించింది. ఆ తర్వాత ఫిబ్రవరి 8న వ్యక్తిగతంగా పరస్పర చర్చ జరిగింది. దాని ప్రతిస్పందనగా, ఆప్ ఏకకాల ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని, దేశ సమాఖ్య విధానాన్ని దెబ్బతీస్తాయని పేర్కొంది. "అవిశ్వాసం ఓటింగ్‌తో తొలగించబడని రాష్ట్రపతి పాలనను సంస్థాగతంగా మారుస్తుంది" అని పేర్కొంది.

సమాఖ్య నిర్మాణ స్ఫూర్తిని ఓడిస్తుంది : ఎన్పీపీ

నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్పీపీ) జనవరి 12 నాటి ఒక లేఖలో ఏకకాల ఎన్నికలు "సమాఖ్య నిర్మాణ స్ఫూర్తిని నిరం తరం ఓడిస్తాయని పేర్కొంది. "జాతీయ ఎజెండా ప్రాంతీయ, స్థానిక సమస్యలను కప్పివేస్తుంది" అని పేర్కొంది. ఇది "రాజ్యాంగం సమగ్ర పరిశీలన"పై కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది.

# దరి చేరని ధరణి స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్:ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఓ రైతు 2022లో తన తండ్రి పేరున మూడు సర్వే నెంబర్లుగా ఉన్న రెండెకరాల వ్యవసాయభూమిని విరాసత్ కోసం దరఖాస్తు చేశారు. డబ్బుల కోసం విచారణ, నివేదిక అంటూ ఆర్నెల్లు ఆఫీస్ చుట్టూ తిప్పారు. బాధిత రైతు సంబధిత అధికారులపై ఒత్తిడి తేవడంతో నాలా ఫీజు కట్టించుకుని వ్యవసాయ భూమిని నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌గా మార్చి విరాసత్ చేశారు. విషయం తెలుసుకున్న రైతు లబోదిబోమంటూ చెప్పులరిగేలా తహసిల్దార్ ఆఫీసు చుట్టూ చక్కర్లు కొడితే తిరిగి వ్యవసాయ భూమిగా మార్చారు. నాలా కన్వర్షన్ సమయంలో ఆ భూమిని అర్బన్ సీలింగ్ ల్యాండ్ మాడ్యూల్లోకి మార్చడంతో దానికి రైతు బంధు, రైతు భీమా లాంటి ప్రభుత్వ సర్కార్ పథకాలు అమలు కావడం లేదు. రెండేండ్లుగా సర్కార్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఇప్పటికి సమస్య పరిష్కారం కాలేదు. ఇలాంటి అవకతవకలకు పరిష్కారం ధరణి తర్వాత క్లిష్టంగా మారింది. వీటి పరిష్కారాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలో కేంద్రీకృతం చేసింది, ఫలితంగా మూడేండ్లలో రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం ధరణి పోర్టల్‌లో 1 నుంచి 33 వరకున్న టెక్నికల్ మాడ్యూల్స్‌లో 2.45 లక్షల దరఖాస్తులు పేరుకు పోయాయి. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారం కోసం సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ నేతృత్వంతో కమిటీని నియమించింది. అదే సందర్భంలో చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్, సీసీఎల్ఏ వద్ద ఉన్న ధరణి అధికారాలను తహసిల్దార్లు, ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లకు బదలాయిస్తూ ఈ నెల 1 నుంచి 9 వరకు మొదటి విడత, అనంతరం 11 నుంచి 17 వరకు రెండో విడత స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఈ క్రమంలో అధికారులు కొన్ని ప్రాంతాల్లో అయితే టార్గెట్ పూర్తి చేసేందుకు కార్యాలయాల్లో కూర్చుని ఫైళ్లను తయారు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో విచారణ చేయ కుండా ఇష్టానుసారంగా నివేదికలు తయారు చేస్తున్నారు. భూమి కి సంబంధించిన ఒక ఆర్జీని పరిష్క రించాలంటే ఆ భూమి చుట్టూ ఉన్న రైతుల నుంచి వాంగ్మూలంతో పాటు వారి అభ్యంతరాలను నమోదు చేయాలి. ఆ తరహాలో విచారణ చేపట్టకుండానే ఫైళ్లు పూర్తవుతున్నాయని తెలుస్తోంది. స్పెషల్ డ్రైవ్‌లో ఇన్ని సమస్యలను పరిష్కరించామని చెప్పుకునేందుకు చేస్తున్న చర్యల వల్ల భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తుతాయని నిపుణులంటున్నారు.

ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కాని దరఖాస్తులు

స్పెషల్ డ్రైవ్‌లో ఆధార్‌లో తప్పులు, ఆధార్ లేక పోవడం, పాస్‌బుక్‌లో పేరు కరెక్షన్ మొదలగు 20కి పైగా సమస్యలను తహసీల్దారు నుంచి సీసీఎల్ఏ వరకు లక్షకు పైగా సమస్యలను పరిష్కరించినట్టు అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తు కూడా అన్‌లైన్‌లో నమోదు కాలేదు. పోర్టల్‌లోని 33 మాడ్యూల్స్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సంబంధించి లాగిన్‌లు సీసీఎల్ వద్ద మాత్రమే ఉన్నాయి. సమస్యను పరిష్కరించినట్టుగా అన్‌లైన్‌లో అప్‌డేట్ చేసే అధీకృత లాగిన్లు ఎంఆర్వో, ఆర్డీతో, అదనపు కలెక్టర్ల వద్ద లేవు. దాంతో ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తును కూడా పోర్టల్‌లో అప్‌డేట్ చేయలేదు. లాగిన్లను కింది స్థాయి అధికారులకు బదలాయించేందుకు పోర్టల్ యాజమాన్యం తిరకాసులు పెడుతోంది. సాంకేతికంగా ఉన్న సమస్యలను అధిగమించలేక చిక్కుముడుల్ని పైకి తెస్తుందని తెలుస్తోంది.

పోర్టల్ భద్రతపై ఆందోళన

ధరణి పోర్టల్‌ను మొదట సత్యం కంప్యూటర్స్ రామ లింగరాజు కుటుంబీకులకు




చెందిన ఐఎల్ఎఫ్ఎస్ సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ దివాళా తీయడంతో టెర్రాస్‌కు ఆ తర్వాత విదేశీ కంపెనీ అయిన క్వాంటెల్లాకు అప్పగించారు. ధరణి ఆన్‌లైన్‌లో నమోదైన భూముల వివరాలు, యజమానుల పేర్లు, ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలకు సంబంధించిన సమాచారం విదేశీ కంపెనీ చేతిలోకి వెలితే భద్రంగా ఉంటాయా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇటీవల క్వాంటెల్లా కాంట్రాక్ట్ గడువు తీరినా కొత్త టెండర్లు పిలవకుండా తిరిగి ఆ కంపెనీకే అప్పగించడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. మాన్యువల్ రికార్డులు లేకపోవడంతో ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు రావచ్చని తెలుస్తోంది. ఒకరి భూమి మరో వ్యక్తిపై నమోదై పట్టాదారు పాస్ పుస్తకం పొందితే, ఆ పాస్‌పుస్తకాన్ని రద్దు చేసే అధికారం ఏ అధికారికీ లేదు. బాధితుడు కేవలం కోర్టుకెళ్లి తేల్చుకోవాల్సి ఉంటుంది.

ధరణి తర్వాత పెరిగిన సమస్యలు

ధరణికి తర్వాత సమస్యలు మరిన్ని పెరిగాయి. పోర్టల్ అమల్లోకి రాకముందు 75 రకాల భూ సమస్యలుంటే, ధరణి వచ్చాక ఆ సంఖ్య 130కి పెరిగిందని భూ సమస్యల పరిశీలకులు పేర్కొంటున్నారు. పోర్టల్‌లో ఉన్న 33 మాడ్యూళ్లలో 2.45 లక్షల దరఖాస్తులతో పాటు 1.8 లక్షల ఎకరాల భూములకు సంబంధించి డిజిటల్ సంతకాలు,(డీఎస్) కోసం భూ యాజమాను లు ఎదురుచూస్తున్నారు. ఇవే కాక సాదాబైనామా కోసం 9.5 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా పరిష్కా రానికి ధరణి పోర్టల్‌లో ప్రస్తుతం అవకాశం లేదు. అమల్లోకి తెచ్చిన ఆర్వోఆర్-2020 చట్టంలో చిన్న పాటి సవరణ చేస్తే సాదాబైనామా కోసం నిరీక్షిస్తున్న లక్షలాది మంది బాధితుల దరఖాస్తులకు విముక్తి కలుగుతుంది.

కొత్త దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కొత్త దరఖాస్తులపై పెట్టిన నిషేదాన్ని వెంటనే ఎత్తివేసి ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాలి. ధరణి తర్వాత 16,57,407 భూ సమస్యలపై దరఖాస్తులు రాగా గత సర్కార్ 5,37,282 దరఖాస్తులను పరిష్క రించి, 5,37,984 దరఖాస్తులను తిరస్కరించింది. పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తుల పరిష్కారం కోసమే స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. గత సర్కార్ హయాంలో నిజమైన సమస్యలను సైతం టార్గెట్ కోసం అధికారులు తిరస్కరించారు. వాటిని సమీక్షించి స్పెషల్ డ్రైవ్‌లో పరిష్కరించాలి. రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటె సమగ్ర భూ సర్వే నిర్వహించాలి. 1940లో నిర్వహించిన సమగ్ర భూ సర్వే తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి సర్వే జరగలేదు టి.సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రైతు సంఘం

# రకరకాలుగా మద్యం బ్రాండ్‌లు..కావాల్సిన బ్రాండ్ కరువే

విజయవాడ,ఎపిలో మద్యం ప్రియులకు చుక్కలు చూపిస్తున్నారు. ఉన్న సరుకునేకొని తాగాల్సిన దుస్థితి ఏర్పడింది. షాపుల్లో ఎక్కడా లేని బ్రాండ్లు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం మద్యం విక్రయాల పరిస్థితి చూస్తుంటే మద్యం ప్రియులు ఓవైపు ఆశ్చర్యం, మరోవైపు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ దుకాణంలో కూడా అన్ని బ్రాండ్‌లు అందుబాటులో లేవు. ఆ మాటకొస్తే ఎప్పుడూ చూడని, వినని నాలుగు బ్రాండ్‌లు మాత్రం టేబుల్‌పై ఉంచుతారు. మద్యం ప్రియులు తమకు అందుబాటులో ఉన్న ధర మద్యం బాటిల్‌ను కొనాలి. లేదంటే ఇంటికెళ్లాలి. ఇలా ఒకటో, రెండో దుకాణాల్లో కాదు. అన్ని దుకాణాల్లో పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. మద్యం దుకాణాలను ఏపీ బేవరీస్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలో ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ కాబట్టి అన్ని బ్రాండ్‌లు అందుబాటులో ఉండి, కచ్చితంగా ఎమ్మార్పీ అమలవుతుందని మద్యంప్రియులు ఆశపడ్డారు. అంతా ఉత్తిదే అని నాలుగు నెలల్లోనే తెలుసుకున్నారు. దుకాణాల్లో అందుబాటులో ఉన్న మద్యం కంపెనీ పేరును ఈ ప్రాంతం వారు ఇంతవరకు వినలేదు, చూడలేదంటున్నారు. దశల వారీ చర్యలతో సంపూర్ణ మద్యపాన నిషేధం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు. దుకాణాలు తగ్గించి ప్రభుత్వమే నిర్వహిస్తుండడంతో నాణ్యత, ధరల్లో ఏమాత్రం తేడా ఉండదని ఎక్సైజ్ అధికారులు చేసిన వ్యాఖ్యలు నమ్మశక్యం కావడం లేదు. ఎందుకంటే బ్రాండ్ ఏదైనా ఎంఆర్పీ కంటే ప్రతి బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారు.

# కమ్మ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు

హైదరాబాద్,కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు లేఖ రాశారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన అన్ని కులాల సంక్షేమం కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. కమ్మవారు చట్టపరంగా అగ్రవర్ణమే అయినా.. ఆ కులంలో మెజారిటీ ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారన్నారు. అగ్రవర్ణమైన కమ్మవారిలో కూడా ఆర్థికంగా వెనుకబడి, పూటగడవని వారు ఎందరో ఉన్నారని తెలిపారు. పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక.. మెరిట్ ఉన్నా ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే చదువులు ఆపేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక, స్వయం ఉపాధికి ఆర్థిక పరిస్థితి సహకరించక ఇబ్బందులు పడుతున్న వాళ్లు ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యం పేద కమ్మ వారిని ఆదుకునేందుకు మిగతా కులాల మాదిరిగానే 'కమ్మ సంక్షేమ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని కోరారు. కమ్మవారి సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తొలి ముఖ్యమంత్రిగా మీ పేరు ఉండిపోతుందన్నారు. తక్షణం కమ్మ కార్పోరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని మండవ వెంకటేశ్వరరావు లేఖలో పేర్కొన్నారు.

# శవరాజకీయాల్లో జగన్ దిట్ట

అమరావతి, రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న గుంటూరు జిల్లా, తెనాలి వాసి గొల్తి గీతాంజలిని వైసీపీనే హత్య చేసిందని, ఆడబిడ్డ చావుపైనా జగన్ రెడ్డి శవ రాజకీయాలు చేయడం దుర్మార్గమని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. గురువారం అమరావతిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ శవాలతో రాజకీయాలు చేయడం సీఎం జగన్ రెడ్డికి అలవాటేనని.. గతంలోనూ బాబాయ్ హత్య, కోతి కత్తి డ్రామాలు రక్తి కట్టించారని అన్నారు. గీతాంజలి మృతి సమయంలో ఆమె వెంట ఉన్న ఇద్దరి పేర్లు ఎందుకు బయటపెట్టడం లేదని ఆమె ప్రశ్నించారు. గీతాంజలిని గుర్తించని శవంగా రెండు రోజులు ఆస్పత్రిలోనే ఎందుకు ఉంచారని నిలదీశారు. టీడీపీ సోషల్ మీడియా ప్రచారం వల్లే గీతాంజలి చనిపోయినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గీతాంజలి భర్తతో వైసీపీ వాళ్లే ఫిర్యాదు చేయించింది వాస్తవం కాదా?.. ఎనిమిదేళ్ల గీతాంజలి కొడుక్కి 5 ఏళ్లుగా అమ్మఒడి ఎలా వస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆడబిడ్డలే జగన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడిస్తారని వంగలపూడి అనిత అన్నారు. కాగా గీతాంజలి ఆత్మహత్య కేసులో కృష్ణాజిల్లాకు చెందిన టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త పసుమర్తి రాంబాబు ను పోలీసులు అదుపులోకి తీసుకొని తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. రాంబాబును ఎందుకు అరెస్టు చేశారని, ఎక్కడకు తీసుకువెళుతున్నారని కుటుంబ సభ్యులు అడిగిన పోలీసులు సమాచారం ఇవ్వలేదు.

# ఎమ్మెల్యేగా పోటీకే పవన్ మొగ్గు

మంగళగిరి,జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఉత్కంఠ వీడింది. కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు పవన్ స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ సభలో ఈమేరకు ప్రకటన చేశారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని, ప్రస్తుతానికి ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. తెదేపా, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆయన బుధవారం రాత్రి మరో 9 మందికి పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వారితో మాట్లాడి ఎన్నికల ప్రచారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పెందుర్తి నియోజకవర్గం నుంచి పంచకర్ల రమేశ్, ఎలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్, విశాఖ దక్షిణం నుంచి వంశీకృష్ణయాదవ్ లను పిలిచి మాట్లాడి ప్రచారం చేసుకోవాలని చెప్పారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అభ్యర్థిగా బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు నుంచి పత్సమట్ల ధర్మరాజు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, భీమవరం నుంచి మంగళవారం పార్టీలో చేరిన పులపర్తి రామాంజనేయులు అభ్యర్థిత్వాలకు ఆమోదం తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి దేవవరప్రసాద్ అభ్యర్థిత్వం ఖరారు చేశారు. తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులుతో భేటీ అయ్యారు. ఈ స్థానం కూడా దాదాపు ఖరారైనట్లేనని చెబుతున్నారు. ఇప్పటికే పార్టీ తరపున నిడదవోలు నియోజకవర్గం నుంచి కందుల దుర్గేష్, కాకినాడ గ్రామీణం నుంచి పంతం నానాజీ, నెల్లిమర్ల నుంచి లోకం మాధవి పోటీ చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## నష్టాల నుంచి కోలుకున్న సూచీలు

ముంబయి,దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నాటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ.. గురువారం నాటి ట్రేడింగ్ సెషన్ లాభాల్లో ముగిశాయి. ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. వరుస నష్టాలు ఎదుర్కొంటున్న స్మాల్ క్యాప్ (3 శాతం), మిడ్ క్యాప్ సూచీలు (2 శాతం) రాణించాయి. అదానీ గ్రూప్ స్టాక్స్ సైతం ఇవాళ లాభపడ్డాయి. అదానీ ఎనర్జీ 10 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 10 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 11 శాతం చొప్పున లాభపడ్డాయి. ఉదయం సెన్సెక్స్ 72,570.10 వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే కొనుగోళ్ల మద్దతుతో కోలుకుంది. ఇంట్రాడేలో 73,364.30 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 335.39 పాయింట్ల లాభంతో 73,097.28 వద్ద ముగిసింది. నిఫ్టీ 148.95 పాయింట్ల లాభంతో 22,146.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.82గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీ, విప్రో, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ÷నాన్స్, జేఎస్‌డబ్ల్యూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 84.63 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు ధర 2,174 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గోపాల్ స్నాక్స్ ఇవాళ 13 శాతం డిస్కౌంట్‌తో ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.401 కాగా.. రూ.351 వద్ద ఎన్ఎస్ఈలో, రూ.350 వద్ద బీఎస్ఈలో లిస్టయ్యింది. తర్వాత కాస్త పుంజుకుని రూ.365 వద్ద ముగిసింది.

## మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చేసే మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. తాజాగా.. మల్కాజిగిరి, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను అభ్యర్థులను వెల్లడించారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి రాగిడి లక్ష్మారెడ్డి పేరును ఖరారు చేయగా.. ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం నుంచి ఆత్రం సక్కు పేరును గులాబీ బాస్ ప్రకటించారు. ముఖ్య నేతలతో జరిపిన చర్చల అనంతరం ఇద్దరు అభ్యర్థులను ప్రకటించారు.తాజాగా ఇద్దరు అభ్యర్థుల ప్రకటనతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల జాబితా 11కి చేరింది. ఇంకా 6 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించాల్సి ఉంది. కాగా, తొలి జాబితాలో బీఆర్ఎస్.. ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్‌-మన్నె శ్రీనివాస్ రెడ్డిలను ఖరారు చేసింది. అటు.. చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్ నుంచి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు అవకాశం ఇచ్చారు.

### మహిళా దినోత్సవం

### పురస్కారాలను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 19 మంది మహిళలకు తెలంగాణ ప్రభుత్వం పురస్కారాలను ప్రకటించింది. తానిపర్తి చికిత (ఆటలు), కుదుముల లోకేశ్వరి (ఆటలు), ముక్తేవి భారతి (సాహితి), దివనపల్లి వీణా వాణి, ఎస్ జబీన్ (లిటరేచర్-ఉర్దూ), బంద సరోజన (ఎడ్యుకేషన్-కరికులం), బిన కేశవరావు (హ్యాండి క్రాఫ్ట్), గుర్రాల సరోజ (సోషల్ సర్వీస్), జమీల నిషత్ (సోషల్ సర్వీస్), అరిపిన జయలక్ష్మి (స్పెషల్ కేటగిరి), దయ్యాల భాగ్య (డాన్స్-ఫిజికల్ ఛాలెంజ్), ప్రొఫెసర్ అరుణ భిక్షు (కూచిపూడి నృత్యం) అవార్డులకు ఎంపిక చేసింది.అలాగే.. సునీల ప్రకాశ్ (పేరిణి నృత్యం), బండి రామలుమ్మ (బోనాల కోలాటం), గొరిగె నీల (బోనాల కోలాటం), మద్దెలి సరవ్వ (డప్పు కళాకారిణి), సీహెచ్ పుష్ప (ఏకసభ్యరాలైన రైతు), లబ్ధా కమ్యూనిటీ (సఫా ఎన్‌జీవో), శక్తి టీమ్ (దక్షిణ మధ్య రైల్వే ఉమెన్ ఆర్పీఎఫ్) కు అవార్డులను ఎంపిక చేసింది.

## ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, తెలంగాణలో 3 లక్షల మంది అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీఎస్సీ కంటే ముందే టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ కు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో.. త్వరలో టెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. వీలైనంత ఎక్కువ మంది డీఎస్సీ రాసే అవకాశం కల్పించాలని సర్కార్ చూస్తోంది. ఇదిలా ఉంటే.. తెలంగాణలో మెగా డీఎస్సీ (%ూా ఞాజ% 2024) దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మరోవైపు.. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా.. 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలుబీ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ పోస్టులు ఉన్నాయి. కాగా.. తెలంణలో హైదరాబాద్‌లో 878 అత్యధిక ఖాళీలు ఉండగా.. నల్గొండ జిల్లాలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మం 757, సంగారెడ్డి 551, కామారెడ్డి 506 చొప్పున ఖాళీలు ఉన్నాయి. అయితే వాటిని భర్తీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. టెట్ నిర్వహణకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. డీఎస్సీ కంటే ముందే నిర్వహించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చిందని పేర్కొన్నారు. దీంతో 3 లక్షల మంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులపక్షాన ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ప్రజల, నిరుద్యోగుల ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం వింటుంది అని మరోసారి రుజువైంది.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 27 నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించనున్నారు. మే 20 నుండి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు జరుగనున్నాయి. కొద్దిసేపటి క్రితమే.. టెట్ నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. తాజాగా నోటిఫికేషన్ రిలీజైంది. డీఎస్సీ కంటే ముందే టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఇదిలా ఉంటే.. తెలంగాణలో మెగా డీఎస్సీ (%ూా ఞాజ% 2024) దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మరోవైపు.. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా.. 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలుబీ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ పోస్టులు ఉన్నాయి. కాగా.. తెలంణలో హైదరాబాద్‌లో 878 అత్యధిక ఖాళీలు ఉండగా.. నల్గొండ జిల్లాలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మం 757, సంగారెడ్డి 551, కామారెడ్డి 506 చొప్పున ఖాళీలు ఉన్నాయి. అయితే వాటిని భర్తీ చేయనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. టెట్ నిర్వహణకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. డీఎస్సీ కంటే ముందే నిర్వహించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చిందని పేర్కొన్నారు. దీంతో 3 లక్షల మంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులపక్షాన ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ప్రజల, నిరుద్యోగుల ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం వింటుంది అని మరోసారి రుజువైంది.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాదిగజాతిని మోసం చేసిన పాలకులు

అనంతపురం: ఎస్సీ వర్గీకరణతో పాటు భూ పోరాటం మీద మాదిగ దండోరా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని మాదిగ దండోరా జిల్లా నాయకులు అన్నారు.ఎంఆర్‌పిఎస్ మాదిగ దండోరా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించామని అన్నారు. దళితుల పక్షాన ఎవరు ఉంటారో వారికే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ 5 సంవత్సరాల కాలంలో ఎస్సీ వర్గీకరణ అంశంలో ఏ మాత్రం దళితులకు న్యాయం జరగలేదని మాదిగ జాతి ఓట్లతో గద్దెనెక్కిన రాజకీయ నాయకులు మాదిగ జాతిని నట్టేట ముంచేశారని ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. అధికారంలో ఉన్న పార్టీ ఇంత వరకు ఎస్సీ వర్గీకరణ చేయలేదన్నారు. కనీసం మాదిగలను గుర్తించిన పాపాన పోలేదని పేర్కొన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో 16 స్థానాలకు పోటీ



న్యూఢిల్లీ :సీపీఐ(ఎం) నియోజకవర్గం లెఫ్ట్ ఫ్రంట్ 16 లోక్‌సభ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్‌తో చర్చలు జరుగుతున్నాయని లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ బిమన్ బసు అన్నారు. గురువారం కోలకతాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వామపక్ష కూటమితో కలిసి బిమన్ బసు మాట్లాడారు. 16 మంది అభ్యర్థులలో 14 మంది కొత్తవారని, యువకులని పేర్కొన్నారు. "మేం 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాం. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తమ హైకమాండ్‌తో మాట్లాడటానికి ప్రస్తుతం దేశంలో ఉన్నారు. కాబట్టి, వారు తిరిగి వస్తే, ఆపై చర్చిస్తాం . ఏమి జరుగుతుందో చూద్దాం" అని బసు అన్నారు. మార్చి 16న లెఫ్ట్ ఫ్రంట్‌లో భాగస్వామ్య పార్టీలైన సీపీఐ(ఎం), సీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్ఎస్‌పీల మధ్య మళ్లీ చర్చలు జరుగుతాయని చెప్పారు.కొత్త ముఖాలు సృజన్ భట్టాచార్య (జాదవ్‌పూర్), దీప్సితా ధర్ (సెరాంపూర్), దేబ్‌రాజ్ బర్మన్ (జల్‌పాయిగురి), మోనోదీప్ ఘోష్ (హుగ్లీ), నీలాంజన్ దాస్‌గుప్తా (బంకురా), శీతల్ ఖాన్‌బర్తా (బిష్ణుపూర్) - పోటీ చేయనున్నారు. కోల్‌కతా సౌత్ నుంచి సైరా షా హలీమ్, డమ్ డమ్ నుంచి సుజన్ చక్రవర్తి, కలకత్తా హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయవాదులు సయన్ బెనర్జీని తమ్లుక్, సబ్యసాచి ఛటర్జీని హౌరా నుంచి అభ్యర్థులుగా బరిలో దింపింది. జమూరియా మాజీ ఎమ్మెల్యే జహనారా ఖాన్‌ను అసన్‌సోల్ నుంచి బరిలో దింపింది. సీపీఐ(ఎం)కి చెందిన మరో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎం సాదీ కృష్ణానగర్ నుంచి పోటీ చేస్తారు. సీపీఐ నుంచి మిద్నాపూర్ అభ్యర్థిగా విప్లవ్ భట్టా, కూచ్‌బెహార్ నుంచి ఫార్వర్డ్ బ్లాక్‌ఘూట్‌కు చెందిన నితీష్ చంద్రారు, బలూర్' నుంచి ఆర్ఎస్‌పీ నేత జోరుదేవ్ సిద్ధాంతాన్ని బరిలోకి దింపాయి.

### టిడిపిలో చేరిన కర్నూలు వైకాపా ఎంపి

అమరావతి,వైకాపాకు చెందిన కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ తెదేపాలో చేరారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు పసుపు కండువా కప్పి సాదరంగా ఆయన్ను ఆహ్వానించారు. వైకాపాలో బీసీలకు అన్యాయం జరుగుతోందంటూ కొద్దిరోజుల క్రితం ఆ పార్టీకి సంజీవ్‌కుమార్ రాజీనామా చేశారు. తెదేపాలో చేరిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.

# ఆయుష్మాన్ భారత్ అంటే...?

జడ్జిని చంపిన క్రిమినల్, దేశ హోంమంత్రిగా-గుజరాత్, మణిపూర్‌లో మారణకాండలు జరిపిన వ్యక్తి ప్రధానిగా చలామణి అవుతున్నప్పుడు పరిస్థితులు నీతిమంతంగా ఉంటాయని ఎలా అనుకుంటాం? అమ్ముడుపోయిన ప్రధాన మీడియా నోరు మెదపకున్నా, నిజాయితీ నిబద్ధతగల మీడియా బిజెపి అక్రమాల్ని వెలుగులోకి తెస్తూనే ఉంది. వివేచనగల దేశ పౌరులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. దేశాన్ని ఫాసిజం వైపు నియంతృత్వం వైపు తీసుకుపోయే ప్రభుత్వం కావాలా? ప్రజాస్వామ్య బద్ధంగా అందరి హక్కులను, స్వేచ్ఛని పరిరక్షించే ప్రభుత్వం కావాలా? ఆలోచించుకోవాలి! అలాంటి ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు సమైక్యంగా కృషి చేయాలి!!అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా అవినీతి జరిగింది ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో-బయటా చాలా సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇస్తుంటారు. 2జి, 3జి, 4జి వంటి అనేక స్కాంలు జరిగాయి, అప్పటి ప్రభుత్వం భ్రష్టుపట్టి పోయిందనీ ఒంటికాలి మీద లేస్తుంటారు. అవినీతి ఎక్కడ ఎప్పుడు జరిగినా బయటపెట్టడం మంచి పనే-అభినందించదగిందే!!. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఇచ్చిన రిపోర్టు చూపించి ఆ ఆరోపణలు చేశారు. ఆ రోజుల్లో సిఎజి చీఫ్‌గా వినోద్ రారు ఉన్నాడు. ఇక్కడ నవ్వుకోవాల్సిన పరిస్థితి అంతగా అప్పుడు ఎగిరిపడ్డ బిజెపి ఆ అవినీతిని నిరూపించి బాధ్యుల్ని జైలుకు పంపాలి కదా? మరి ఎందుకు పంపలేదూ? అది ఈనాటి ఈ బిజెపి ప్రభుత్వపు అసమర్థత కాదా? సరే. అప్పటి విషయం అలా ఉంచి. ఇప్పుడు ఈ బిజెపి ప్రభుత్వం గురించి అదే కాగ్ ఇచ్చిన రిపోర్టు చూద్దాం! ప్రధాన మీడియా మోడీకి దాసోహమంటోంది గనక, ఇలాంటి విషయాలు బయటపెట్టలేదు. బాధ్యతగల స్వతంత్ర జర్నలిస్టులు సత్యాన్వేషణకు పూనుకున్న కొన్ని పత్రికలు అధికార బిజెపి అవినీతిని బయటపెడుతూనే ఉన్నాయి. స్వేచ్ఛాలోచనను బలపరిచే మనమూ-ఎవరు ఎక్కడ అవినీతికి పాలుపడ్డా, ఎవరెక్కడ నిజాయితీకి నిప్పు పెట్టినా నిందిస్తూనే ఉండాలి కదా?ఎన్నికల బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బిజెపికి, మోడీ ప్రభుత్వానికి ఊపిరి ఆడకుండా చేసింది. ఇక, కాగ్ నివేదిక ప్రకారం 'ఆయుష్మాన్ భారత్' పేరుతో బిజెపి ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో బయటపడింది. ఈ సంరక్షణ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పిఎంజెవై) అంటారు. దీనితో భారతీయ పౌరులకు, ముఖ్యంగా పేదలకు ఆరోగ్య సమస్యలేవైనా ఉంటే, చికిత్స కోసం ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఉచితంగా ఖర్చు చేస్తుంది. ఆరోగ్య పథకం బావుంది. దేశ ప్రజల ఆరోగ్యం చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే-అందులో సందేహం లేదు! కానీ, అది నిర్వహించబడుతున్న తీరు ఎలాగుందో అధ్యయనం చేసి కాగ్ నివేదిక విడుదల చేసింది. ఈ పథకం (స్కీం)లో ప్రయోజనం పొందాలంటే మొదట పిఎంజెఎవై ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు తీసుకోవాలి. తర్వాత ఆ స్కీంలో రిజిస్టర్ చేసుకోవాలి. అంటే తమ పేరు అందులో నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత చికిత్స చేయించుకోవాలి. ఎంత పెద్ద ఆసుపత్రిలోనైనా సరే-వచ్చే ఖర్చులో రూ. ఐదు లక్షలు భారత కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీనితో అట్టడుగు పేదలకూ ఖర్చు భరించలేని మధ్యతరగతి వారికి ఎంతో ఊరట లభిస్తుంది. అలా బాగానే ఉంది కదా? ఇందులో అవినీతి ఏముంది? అని ఎవరికైనా అనుమానం వస్తుంది.ఆయుష్మాన్ భారత్‌ను అడ్డుపెట్టుకుని, అధికారంలో ఉన్న బిజెపి ఏం చేసిందో కాగ్ వివరాలు ఇచ్చింది. అవి ఇలా ఉన్నాయి. 1.వేర్వేరు కారణాల వల్ల అంతకు ముందే చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున డబ్బు చెల్లించింది-అంటే, చెల్లించినట్లు రాసి పెట్టారు! అసలైతే ఆ డబ్బు ఏ దేశ నాయకుడి ఖాతాలోకి పోయిందో ప్రజలు సులభంగానే ఊహించుకోవచ్చు. 2. దేశ పౌరులు మొదట ఆ స్కీమ్‌లో తమ పేరు నమోదు చేసుకుంటారు కదా? అలా నమోదు చేసుకున్న విధానం చూస్తే మతిపోతుంది. ఎందుకంటే ఒకే ఒక్క మొబైల్ నెంబర్ నుండి లక్షల మంది పేర్లు రిజిస్టర్ అయి ఉన్నాయి. ఒక కుటుంబంలోని సభ్యులు ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకుంటే, ఇంట్లో ఒక మొబైల్ నంబర్‌తో నలుగురో, అయిదుగురో రిజిస్టర్ చేసుకుంటారు-నిజమే! అంతవరకు మనం అర్థం చేసుకోవచ్చు. కానీ, ఒక్క మొబైల్ నెంబర్‌తో లక్షల మంది పేర్లు రిజిస్టర్ కావడం సాధ్యమా? పైగా అంతకు ముందెప్పుడో చనిపోయిన వారి ఎకౌంట్లలోకి డబ్బులు పంపినట్లు దొంగ లెక్కలు రాసుకున్నారు. అంటే వందల కోట్ల రూపాయల్లో ఎవరికీ ఏమి ఇచ్చింది లేదు. ఒక కాకమ్మ కథ తయారు చేసి దేశ నాయకులు డబ్బు లాగేశారన్నమాట. 3. దీనివల్ల ఆయుష్మాన్ భారత్ అంటే ఆయుష్మాన్ బిజెపి అయిపోయిందన్న మాట. 4. ఈ పథకం వల్ల దేశ ప్రజలకు ఏ లాభం చేకూరలేదన్న విషయం కాగ్ చెప్పకనే చెప్పింది. 5. ఏడున్నర లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారని చూపించిన ఒక మొబైల్ నెంబరు గురించి ఎంక్వయిరీ చేస్తే %--% బిఐయస్ డేటాకులు చెప్పిన దాని ప్రకారం అసలు ఆ నెంబర్‌తో సిమ్ కార్డు లేదు. లక్షా ముప్పయి తొమ్మిది వేల మూడు మంది గృహాలు 8888888888 (పది సార్లు 8) నెంబరుగల మొబైల్‌తో చేశారు. తొంబయి ఆరు వేల నాలుగు వందల అరవై మంది-అంటే సుమారు లక్ష మంది మొబైల్ నెంబరు 9000000000 (9-9 సున్నాలు)తో రిజిష్టరయ్యారు. ఇంకా 20 వేల మంది ఇలాంటి ఒక లేని, తప్పుడు మొబైల్‌తోను, మరో 15 వేల మంది దొంగ మొబైల్ నెంబర్‌తోనూ అలా లక్షల మంది రిజిస్టర్ అయ్యారు. వారి దొంగ ఖాతాల్లోకి డబ్బులు పంపినట్లు రికార్డులు సృష్టించారు అని కాగ్ నిరూపించింది.పొరపాటున విషయం బయటపడి విచారణ జరిగితే ఎలా?




అన్న భయం లేకుండా, తెగించి రికార్డులు తయారు చేసుకున్నారు. ఇంకా కాగ్ చెప్పిన విషయమేమంటే-"లబ్ధిదారులు" చనిపోయిన తేదీ తర్వాత-సంవత్సరం తర్వాత.. ఎప్పుడో వారి ఖాతాలో డబ్బులు వేసినట్టు రికార్డు సృష్టించారన్నమాట! ప్రభుత్వ శాఖలో ఉంటే మరణాల లిస్టు బయటికి తీసి ఇలా ఆరోగ్య పథకానికి డబ్బులిచ్చామని చక్కగా కథ అల్లుకున్నారు. మూరు?ల తెలివితేటలు ఇదిగో ఇలా ఉంటాయి! అందుకే జర్మన్ నవలా రచయిత ఫ్రాంజ్ కాఫ్కా అన్నాడు "వారి మూర?త్వం వల్లనే వారికి వారిపై అంత నమ్మకం ఉంటుంది!" అని! మూరు?ల గురించి చెప్పాడు. ఆనాడు యుపిఎ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టడానికి కాగ్ ఇచ్చిన రిపోర్టు మార్చి కాంగ్రెస్‌ను సందర్శించడం లేదా? మరి పదేళ్లుగా దోషుల్ని జైలుకు ఎందుకు పంపలేదూ? -అని సామాన్యుడు ప్రశ్నిస్తాడు కదా? అంటే -అవినీతి ఆనాటి ప్రతిపక్ష బిజెపిదేనని తేలిపోయింది. ఇప్పుడు కూడా అధికార బిజెపిదే అవినీతి అని తేటతెల్లమయ్యింది. ఎందుకంటే ఈ వివరాలు తెచ్చి ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం లేదు. (న్యూట్రల్‌గా ఉండే మీడియా ఇచ్చిన ఆధారాలను బట్టి నేను విషయాలు చెప్తున్నాను) విపక్షాలు గెలిచిన చోట డబ్బులు వెదజల్లి స్వంతం చేసుకోవడం అధికార బిజెపికి మామూలై పోయింది. ఒక రకంగా అది అవినీతే. అన్నన్ని డబ్బులు ఎలా వెదజల్లుతున్నారంటే ఇదిగో ఇలా ప్రజలకు తెలియకుండా ప్రజల సొమ్ము స్వాహా చేస్తున్నారన్నమాట! బ్యాంకులు దోపిడీ చేసి లక్షల కోట్లు కొల్లగొట్టుకుపోయిన గుజరాత్ దొంగల్ని దేశం దాటించడం తర్వాత రుణమాఫీ పేరుతో అవన్నీ మాఫీ చేయడం ప్రభుత్వపు అవినీతి కాదా? బిజెపి పార్టీ ఒక 'వాషింగ్ మిషన్' అని అందులో వేసి ఉతుక్కుంటే ఎంతటి వారైనా నీతిమంతులుగా, పని మంతులుగా తయారై వచ్చి దేశ భక్తులవుతున్నారని ఆ పార్టీ చెబుతోంది. అదే విధంగా ఇ.డి బెదిరింపులకు లొంగి బిజెపికి లొంగి అందులో చేరిన వారందరూ? అజిత్ పవార్, ఎడియూరప్ప, జ్యోతిరాదిత్య సిధ్ధియా, సువేందు అధికారి, హిమంత బిశ్వ శర్మ, ముకుల్ రారు, ప్రఫుల్ పటేల్, శివరాజ్ సింగ్ చౌహాన్, రమేశ్ పోఖ్రియాల్‌లాంటి వారు ఒకప్పుడు అవినీతిపరులు. బిజెపిలో చేరాక ఇప్పుడు నీతిపరులయ్యారు. ఇదంతా బిజెపి ఆర్ఎస్ఎస్ %--% మోడీ ప్రభుత్వపు అవినీతి కాదా?అర్హులైన వారికి ఇవ్వాల్సిన పెన్షన్‌ను అక్రమంగా మళ్లించి ప్రభుత్వ ప్రకటనలకు వాడుకున్నారని కాగ్ రిపోర్టు చేసింది. 2019 ఎన్నికలకు ముందు పెద్ద పెద్ద హోర్డింగ్‌లకు, పత్రికలు, టి.వి ప్రకటనలకు వాడుకలో ఉంది. వృద్ధులకు, వికలాంగులకు, రిటైరయిన ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వడం కన్నా-తమ ప్రభుత్వ ప్రకటనలే ముఖ్యమనుకుంది -బిజెపి కేంద్ర ప్రభుత్వం! మరో విషయమేమంటే 'బిజినెస్ లైన్' పత్రిక 31 జులై 2023న హర్యానా-ఫరీదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఒక స్కాంపై సవివరమైన వ్యాసం ప్రచురించబడింది. 2015-2020 మధ్యకాలంలో పనులకు సంబంధించిన చెల్లింపులు కేవలం ఒకే ఒక్క కాంట్రాక్టర్‌కు చెల్లించారు. నియమ నిబంధనలకు నీళ్లొదిలి, కళ్లు మూసుకుని అదే ఫరీదాబాద్‌కు చెందిన బిజెపి మద్దతుదారు సత్‌బీర్ సింగ్ అనే కాంట్రాక్టర్‌కు 5 వేల ఓచర్ల ద్వారా విడతల వారీగా రూ. వంద కోట్ల పైచిలుకు డబ్బు చెల్లించారు. అక్కడేమైనా అభివృద్ధి జరిగిందా అంటే అదీ లేదు. అంతా పేపర్ మీదే ఉంది. ఆ కాంట్రాక్టర్ ద్వారా డబ్బంతా బిజెపి అగ్ర నాయకులకు చేరిందని ప్రత్యేకంగా ఊహించనక్కర్లేదు. మోడీ ప్రభుత్వంలో అవినీతి జరగలేదనీ, జరగడం లేదనీ కాదు మీడియా ప్రజలకు చెప్పడం లేదు అంతే!!కోవిడ్ సమయంలో చూశాం. దేశ ప్రజలకు ఈ బిజెపి ప్రభుత్వం కల్పించిన రక్షణ ఏమీ లేదు. పైగా తమది నిజాయితీ గల ప్రభుత్వమని అగ్రనాయకులే ప్రచారం చేసుకుంటున్నారు. గ్యాసు, పెట్రోలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయి. టాక్స్ విపరీతంగా పెరిగాయి. 'హంగర్ ఇండెక్స్'లో దేశం అట్టడుగున ఉంది. మత కలహాలు చెలరేగే దేశాల జాబితాలో స్థానం ఆక్రమించింది. రూపాయి విలువ పడిపోయింది. రామాలయం పేరు మీద దాని చుట్టూ అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న దోపిడీ ఒక్కొక్కటి బయటికి వస్తోంది. యువత అధికంగా ఉన్న దేశం మనది. అందుకే దేశ భవిష్యత్తు యువత నిర్ణయం మీదే ఆధార పడి ఉంది. 'జై శ్రీరామ్' నినాదం ఎవరికీ తిండి పెట్టదు. కూడు గుడ్డానివ్వదు. మోడీ ప్రభుత్వం పెంచి పోషిస్తున్న మూర?త్వాన్ని బద్దలు కొట్టుకుని యువత బయటపడాలి! ఒకప్పుడు ఈస్ట్ ఇండియా కంపెనీని తగలేసినట్టే ఇప్పుడు ఈ నార్త్ ఇండియా కంపెనీని కూడా వదిలించుకోవాలి. ప్రాథమిక హక్కుల్ని హరిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేస్తున్న అవినీతిమయ బిజెపి ప్రభుత్వం అవసరమా? ఈ దేశ పౌరులు తక్షణం ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించిన ఈసీ

న్యూఢిల్లీ,సుప్రీంకోర్టు తీర్పుతో ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎన్నికల సంఘం బట్టబయలు చేసింది. 763 పేజీలతో ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించింది. ఎస్‌బీఐ నుంచి వచ్చిన ఎన్నికల బాండ్ల సమాచారాన్ని మార్చి 15లోగా వెబ్‌సైట్‌లో పెట్టాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో రెండు పార్టులుగా వెబ్‌సైట్ లో వివరాలను ఉంచింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాల వెల్లడిలో పారదర్శకంగా ఉన్నట్లు ఈసీ తెలిపింది. పార్ట్-1లో ఎన్నికల బాండ్లు ఎవరైతే కొనుగోలు చేశారోవారి వివరాలు పొందుపరిచారు. పార్ట్-2లో ఎన్‌క్యాష్ చేసుకున్న పార్టీల వివరాలతో పాటు తేదీ, మొత్తాలకు సంబంధించిన డేటాను పొందుపరిచారు. ఎలక్టోరల్ బాండ్ల వివరాలు ఎన్నికల సంఘానికి అందజేయాలని ఇటీవల భారతీయ స్టేట్ బ్యాంకుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆ డేటా వివరాలను ఎస్‌బీఐ ఈసీకి అందజేసింది. డేటా అందుకున్న ఎన్నికల సంఘం.. గురువారం ఆ వివరాలు ఎన్నికల సంఘం బహిర్గతం చేసింది. రెండు పార్టులుగా వివరాలు తెలియజేసింది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) పంచుకున్న ఎలక్టోరల్ బాండ్ల డేటాను ఎన్నికల సంఘం గురువారం తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది . ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు దాతలు గ్రాసిమ్ ఇండస్ట్రీస్, మేఘా ఇంజనీరింగ్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసేవారిలో అపోలో టైర్స్, లక్ష్మీ మిట్టల్, ఎడెల్వీస్, పివిఆర్, కెవెంటర్, సులా వైన్, వెల్స్పన్, సన్ ఫార్మా ఉన్నాయి. రాజకీయ నిధుల విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా సమగ్ర సమాచారాన్ని ఎన్నికల కమిషన్‌తో పంచుకోవాలని సుప్రీంకోర్టు గతంలో ఎస్‌బీఐని ఆదేశించింది. కొనుగోలుదారుల వివరాలతో పాటు, ఎలక్టోరల్ బాండ్ల ఎన్‌క్యాష్‌మెంట్ తేదీ మరియు విరాళాలు అందుకున్న రాజకీయ పార్టీల పేర్లకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఎస్‌బీఐ ఈసీకి అందించింది. ఈ చర్య రాజకీయ విరాళాల పారదర్శకతను పెంపొందించడం, నిధులు గుర్తించదగినవి మరియు ఖాతాలో ఉండేలా చూసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

## హర్యానా నాటకం!

న్యూఢిల్లీ,కమ్ముకొస్తున్న ప్రభుత్వ వ్యతిరేకత నుంచి పూర్తి ఉపశమనం పొందటానికి హర్యానాలో ముఖ్యమంత్రి మార్పు నాటకాన్ని బిజెపి చేసింది. దాదాపు పదేళ్ల పాటు పీఠం మీద ఉన్న మనోహర్ లాల్ ఖట్టర్‌ని దించి, ఆ స్థానంలో ఐదు నెలల క్రితం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితుడైన ఎంపీ నయాబ్ సింగ్ సైనీని కొత్త ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టింది. 90 స్థానాలున్న శాసనసభలో బిజెపి బలం 41కి, మరో ఏడుగురు స్వతంత్రులు మద్దతు ఇవ్వడంతో సైనీ పట్టాభిషేకం పూర్తయింది. ఖట్టర్‌ని మార్చటానికి మిత్రపక్షమైన జెజెపితో అతడికి పొసగకపోవటమే ప్రధాన కారణమన్నట్టుగా పైకి ప్రచారం జరుగుతున్నా-బిజెపి అసలు వ్యూహం వేరే ఉంది. ఏ రాష్ట్రం బాగోగులైనా ఆ రాష్ట్రాన్ని పాలిస్తున్న పార్టీ అనుసరించే విధానాలపై ఆధారపడి ఉంటాయి. ఆ ప్రభుత్వం ప్రజల అవసరాలనూ, ఆకాంక్షలనూ నెరవేర్చడంతో ముడిపడి ఉంటుంది. ఆ కొలమానాలతో హర్యానా బిజెపి ప్రభుత్వపు పనితీరును కొలిచినప్పుడు అదెంత నాసిరకంగా ఉందో అవగతమవుతుంది. ఈ తరహా అంచనా కమలనాధులకు కూడా ఉండటం వల్లే 'మార్పు' రాజకీయం ముందుకొచ్చింది!బిజెపి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి హర్యానాలో అనేక వివాదాలు కొనసాగుతున్నాయి. 2016లో జాట్ రిజర్వేషన్ల ఆందోళనలో 30 మంది చనిపోయారు. గుర్మీత్ రామ్ రహీమ్ అరెస్టు తర్వాత అతడి అనుచరుల హింసాత్మక చర్యల్లో 40 మంది ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది రూపాయల ఆస్తినష్టం సంభవించింది. మైనార్టీల మీద నిరంతర దాడులు, దళితులపై దౌర్జన్యాలు వంటి దుశ్చర్యలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానస్థితికి చేరాయి. పకడ్బందీగా నిర్వహించాల్సిన పరీక్షల విషయంలో కూడా ప్రభుత్వం అప్రతిష్ట పాలైంది! సీబీఐ సహా వివిధ పరీక్షల ప్రశ్నపత్రాలు 34 సార్లు లీకయ్యాంటే-విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వ పెద్దల బాధ్యత ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు! యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో బిజెపి విఫలమైంది. సైన్యంలో చేరటం ఒక సాంప్రదాయక వరవడిగా ఉన్న ఈ రాష్ట్రంలో అగ్నివీర్ పథకం సృష్టించిన అసంతృప్తి ఎక్కువగా ఉంది. నల్లచట్టాల మీద రైతులు వీరోచితంగా పోరాడుతుంటే అణచివేయటానికి ఖట్టర్ ప్రభుత్వం అనేక విధాలుగా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. రెజ్లర్ లేకుండా పోరాటం మీద నిందలూ, నియంత్రణలూ అడ్డూ అదుపూ సాగించింది. వీటన్నింటి కారణంగా బిజెపి ఏలుబడిపై రైతుల్లో, ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత గూడుకట్టుకొని ఉంది. ఈ నేపథ్యంలోనే ఖట్టర్‌ని మార్చడం ద్వారా ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించుకోవాలని, ప్రజల దృష్టిని మళ్లించాలని బిజెపి ఎత్తు వేసింది. తమ ప్రభుత్వాలు ప్రజాభిమానాన్ని కోల్పోతున్న దశలో ఈ తరహా ముఖ్యమంత్రి మంత్రాంగాన్ని 2021 నుంచి బిజెపి అనుసరిస్తోంది. ఎన్నికలకు కొద్ది కాలం ముందు ఉత్తరాఖండ్, గుజరాత్, త్రిపుర, కర్ణాటకలలో ఇలాంటి ప్రహసనమే సాగింది. కర్నాటకలో 2023 ఎన్నికలకు ముందు యడ్యూరప్పను మార్చి బొమ్మరుని ముందుకు తెచ్చింది. అయితే, ప్రస్తుతం తీవ్రంగా అభాసుపాలైన బిజెపికి, శాసనసభ ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పలేదు! హర్యానాలో మాత్రం శాసనసభలో 30 స్థానాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ బిజెపి వైఫల్యాలను ప్రజలకు వివరించి, వారి ఆమోదం పొందటానికి బదులు అంతర్గత విభేదాలతో సతమతం అవుతోంది.2019 సార్వత్రిక ఎన్నికల్లో హర్యానాలో 10కి 10 లోక్‌సభ స్థానాలనూ బిజెపి కైవసం చేసుకుంది. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి) నుంచి ఒకప్పటి ఉప ప్రధాని దేవీలాల్ మనవడు దుష్యంత్ చీలిపోయి, జెపిపిని ఏర్పాటు చేయడం కమలనాధులకు కలిసొచ్చింది. వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓట్లు తగ్గటం తప్ప పెరిగే పరిస్థితి లేదు. సీట్లు కొన్ని కోల్పోతామేమోనన్న భయం కూడా ఆ పార్టీని వెన్నాడుతోంది. ఈ రాష్ట్రంలో 27 శాతంగా ఉన్న జాట్ల ఓట్లను, ప్రజల అభివృద్ధిని చీల్చటం ద్వారా ప్రతిపక్షానికి మేలు జరగకుండా చూడటానికి జెపిపిని 'వ్యూహాత్మకంగా' విడివడేలా చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దానిలో నిజానిజాలు ఎలా ఉన్నా- పాలనలో ప్రజాసంక్షేమం, అభివృద్ధి, యువతకు ఉద్యోగ కల్పన లేకుండా- కేవలం ముఖ్యమంత్రి మార్పుతో ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు.

### పది సీట్లలో పోటీ

అమరావతి, రాష్ట్రంలో భాజపా పోటీ చేసే పది అసెంబ్లీ స్థానాలు దాదాపుగా ఖరారయ్యాయి. విశాఖ నార్త్, శ్రీకాకుళం, పాడేరు, అనపర్తి, కైకలూరు, విజయవాడ వెస్ట్, బద్వేలు, జమ్మలమడుగు, ధర్మవరం, ఆదోని నియోజకవర్గాల నుంచి ఆ పార్టీ పోటీ చేయనుంది. చివరి నిమిషంలో ఒకటి, రెండు స్థానాల్లో మార్పులు జరిగేందుకు అవకాశం ఉంది. విశాఖ నార్త్ నుంచి సీనియర్ నేత విష్ణుకుమార్‌రాజుతో పాటు మరొకరి పేరు, కైకలూరు నుంచి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోమువీర్రాజు, జమ్మలమడుగు నుంచి మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బద్వేలు నుంచి సురేష్, ధర్మవరం నుంచి మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి (గోనుగుంట్ల సూర్యనారాయణ), ఆదోని నుంచి కర్నూలు జిల్లా భాజపా అధ్యక్షుడు కొనిగిరి నీలకంఠం, శ్రీకాకుళం నుంచి పార్టీ రాష్ట్ర


# విక్టరీ కోసం వైసీపీ ప్లాన్ ఏంటి ?



అమరావతి,ఏపీ ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది. ఓ రకంగా ఆ సీటు చాలా కీలకమైందని చెప్పాలి. ఇక్కడ గెలిస్తే.. ఉత్తరాంధ్ర మొత్తం గెలిచినట్లేనని లెక్కుంది. అందుకే అన్ని రాజకీయ పార్టీలు గాజువాక సీటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాయి. నియోజకవర్గంలో కీలకమైన స్టీల్ ప్లాంట్ ఉండటమే అన్ని రాజకీయ పార్టీలు ఆలోచనలో పడటానికి కారణంగా మారాయి. ఇప్పటి వరకూ టీడీపీ,జనసేన, వైసీపీ, బీజేపీ.. ఏ పార్టీ కూడా గాజువాక అభ్యర్థిని ప్రకటించలేదంటేనే.. ఆ సీటు ప్రభావం ఎంతలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. సిట్టింగ్ సీటు ఈసారి ఎలాగైనా గెలవాలని వైసీపీ విశ్వప్రయత్నాలు చేస్తుంటే.. టీడీపీ–జనసేన కూటమి కూడా గాజువాకలో పాగా వేసేందుకు అన్ని అవకాశాలనూ పరిశీలిస్తోంది.గాజువాక విషయంలో ఆచితూచి వ్యవహారిస్తున్న ఆరు నెలల కిందటే ఓ ప్లాన్ వేసింది. 4 నెలల కిందట సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డిని ఇన్‌ఛార్జ్ భాద్యతల నుంచి తప్పించింది. నాగిరెడ్డి నుంచి కార్పొరేటర్‌గా బీఫామ్ అందుకున్న ఉరికూటి రామచంద్రరావును నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా చేసింది. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డితో సహా ఆయన ఫ్యామిలీ వైసీపీకి ఎదురుతిరిగారు. పార్టీ పదవులకు కూడా రాజీనామా చేసేసింది. ఆ తర్వాత అధిష్టానం బుజ్జగించటంతో నెమ్మదించిన నాగిరెడ్డి.. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే సొంత క్యాడర్‌ను యాక్టివ్ చేసుకుంటున్నారు. మళ్లీ తనకు అవకాశం వస్తుందనే నమ్మకంతో ఆయన ముందుకు సాగుతున్నట్లు సమాచారం. మరోవైపు రామచంద్రరావు కూడా నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ బిజీ అయ్యారు. తాజాగా.. ఎన్నికల నోటిఫికేషన్ ముందు సర్వే పేరుతో రామచంద్రరావుని పక్కన పెట్టి.. ఆ స్థానంలో మంత్రి అమర్నాథ్‌కు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. దీంతో గాజువాకలో వైసీపీ అసలు రాజకీయం మొదలుపెట్టిందనే చర్చ జరుగుతోంది.గత ఎన్నికల్లో టీడీపీ– జనసేన వేర్వేరుగా పోటీ చేశాయి. గాజువాక జనసేన ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ పోటీ చేశారు. టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావు బరిలో దిగారు. వైసీపీ నుంచి పోటీ చేసిన నాగిరెడ్డి.. పవన్ కళ్యాణ్‌ను ఓడించారు. ఇదంతా పాత కథే అయినా.. పవన్ లాంటి బలమైన వ్యక్తిని ఓడించడంతో మరోసారి నాగిరెడ్డికే టికెట్ అంటూ ప్రచారం సాగింది. ఆయనతో పాటు పవన్ కూడా మరోసారి గాజువాక బరిలో నిలుస్తారని అంతా అనుకున్నారు. కూటమిలో భాగంగా పవన్ కళ్యాణ్ పక్కకు వెళ్లడంతో టీడీపీ అభ్యర్థి పల్లా పోటీలో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పల్లాను ఎదుర్కోవాలంటే రామచంద్రరావు సరిపోరని భావించి.. ఆ సీటును అమర్నాథ్‌కు ఇచ్చారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఎన్నికల అంచనాలు మారనున్నాయి. అక్కడున్న ఈక్వేషన్స్ ఆధారంగా అమర్నాథ్‌ను పోటీలో నిలపాలని పార్టీ భావిస్తోందట. అయితే అది అంత ఈజీ కాదని రాజకీయవర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.మంత్రి అమర్నాథ్.. 2019 ఎన్నికల ముందు నుంచి జనసేనానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక.. తర్వాత మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక కూడా అదే వైఖరి అనుసరించారు. ఎన్నికల సర్వేల పేరుతో అమర్నాథ్‌కు అనకాపల్లి సీటును ఇవ్వని వైసీపీ.. %చీ=×% భరత్ కుమార్‌ను తెరపైకి తెచ్చింది. భరత్‌ను పరిచయం చేసిన వేదికపైనే మంత్రి అమర్నాథ్ కంటతడి పెట్టుకున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు అమర్నాథ్‌కు సీటు లేదనే నోర్లు మూయించడానికి వైసీపీ అధిష్టానం గాజువాక సీటు కేటాయించిందనే వార్తలు గుప్పుమంటున్నాయి.గాజువాక ఇన్‌ఛార్జ్‌గా నాగిరెడ్డికి బదులుగా ఉరికూటి రామచంద్రరావుని ప్రకటించినప్పుడే ఇదంతా అమర్నాథ్ సహకారంతో జరుగుతోందని అందరూ భావించారు. రెడ్డి సామాజికవర్గానికి చెందిన నాగిరెడ్డిని తప్పించడానికి, వైసీపీ గేమ్ ప్లాన్‌లో భాగంగానే ఇదంతా జరిగిందనే రూమర్స్ కూడా వచ్చాయి. చందూని సర్వేల పేరుతో పక్కన పెట్టి అమర్నాథ్‌కు సీట్ ఇవ్వడం కూడా సింపుల్‌గా జరగలేదని వైసీపీ నేతలే అంతర్గతంగా చర్చించుకుంటున్నారట. ఇన్‌ఛార్జ్‌గా ప్రకటన అయితే చేశారు కానీ.. అటు పార్టీతో పాటు అమర్నాథ్ ఎదుట అనేక సవాళ్లు ఉన్నాయని అంటున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం రానున్న ఎన్నికల్లో కీలకంగా మారనుంది. స్టీల్ ప్లాంట్ అమ్మకం చేయడానికి కేంద్రం ప్రయత్నాలు మొదలు పెట్టిన నాటి నుండి నేటి వరకు సీఎం జగన్ సరిగ్గా స్పందించలేవనే విమర్శలు ఉన్నాయి. ప్రచారంలో స్టీల్ ప్లాంట్ విషయంలో.. వైసీపీ అధిష్టానం, సీఎం జగన్ ఎలాంటి హామీ ఇచ్చి ప్రజలను శాంతింప చేసి ఓట్లు రాబడతారో అనే ఉత్కంఠ సాగుతోంది.సామాజిక పరంగా మంత్రి అమర్నాథ్.. కాపు కులానికి చెందిన వ్యక్తి అయినా.. గత ఎన్నికల్లో అదే సామాజిక వర్గానికి చెందిన పవన్ కళ్యాణ్ గాజువాకలో ఓడిపోయారు. కులం, సినిమా ఇమేజ్.. రెండూ ఎక్కడా పని చేయలేదు. మరి పవన్‌ను తిట్టిపోసినంత మాత్రాన అమర్నాథ్‌కు ఓట్లు వస్తాయా? అనే వాదనలూ ఉన్నాయట. గాజువాకలో యాదవ సామాజికవర్గం ఓట్లు కీలకమైనవి. పల్లా శ్రీనివాసరావుది అదే సామాజికవర్గం కావడంతో టీడీపీ–జనసేన కూటమికి కలిసి వచ్చే అంశంగా మారింది. కూటమిలో భాగంగా జనసేన ఓట్లు కూడా టీడీపీకి పడే అవకాశాలున్నాయి. కాబట్టి అమర్నాథ్‌కు అంత ఈజీ కాదని రాజకీయ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. టీడీపీ–జనసేన కూటమికి బీజేపీ రూపంలో స్టీల్ ప్లాంట్ అమ్మకం తలనొప్పిగా మారే అవకాశాలూ ఉన్నాయి. చంద్రబాబు, పవన్‌తో బీజేపీ చేతులు కలపడంతో.. అమర్నాథ్‌ని బరిలో దింపి.. కాపు సామాజిక వర్గంతో పాటు వైసీపీ కేడర్ ఓట్లు రాబడితే చాలనే కోణంలో వైసీపీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. వైసీపీ అధిష్టానం ఆలోచన, మంత్రి అమర్నాథ్ ప్లాన్ ఎంతవరకూ కలసి వస్తుందో.. ఆ సీటులో ఎవరు పాగా వేస్తారో చూడాలి మరి.

# కూటమి బలమా వ్యక్తుల బలమా? వైసీపీ అంచనా ఇదే!

అమరావతి,వచ్చే ఎన్నికల్లో ఏపీలో మూడు పార్టీలు కాలిసి కట్టుగా రంగంలోకి దిగుతున్నాయి. బీజేపీ–టీడీపీ–జనసేన కలిసి ఉమ్మడిగా వైసీపీని ఓడించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఇంకా ప్రచారం ప్రారంభించలేదు..కానీ, 17వ తేదీ నిర్వహించే బొప్పూడి సభ తర్వాత.. రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. అయితే.. ఈ కూటమి బలాబలాలపై ఇప్పటికేకొన్ని సర్వేలు వచ్చాయి. ఏబీపీ–సీ ఓటరు సర్వే తాజాగా ఎన్డీయే బలంగా దూసుకుపోతుందని చెప్పింది.పార్లమెంటు ఎన్నికల్లో 20 స్థానాలకు ఈ కూటమి తన ఖాతాలో వేసుకుందని తేల్చి చెప్పింది. కట్ చేస్తే.. 'న్యూస్ 18' అనే మరో సంస్థ కూడా.. కూటమికి 18 పార్లమెంటు స్థానాలు దక్కుతాయని, ఓటు బ్యాంకులో మాత్రం మార్పు లేదని. దీనితో కూటమిలో ఆశలు చిగురించాయి. గెలుపుపై ??ఆశలు పెరిగాయి. ఇదిలావుంటే, వైసీపీ ఊరుకుంటుందా? బీజేపీతో టీడీపీ, జనసేన పార్టీలు జత కట్టిన వెంటే వైసీపీ కూడా క్షేత్రస్థాయిలో సర్వేలు చేయించిందని తాడేపల్లి వారన్నారు.ఈ సర్వేల్లో కూటమి బలం ఎంత? వ్యక్తుల పరంగా నాయకుల బలం ఎలా ఉంది? అనే విషయాలపై సంపూర్ణంగా ఆరా తీయడం గమనార్హం. ఈ సర్వేల్లో వ్యక్తుల బలం విషయానికి వస్తే.. చంద్రబాబుపై సింపతీపాళ్లు ఎక్కువగా ఉన్నాయని సూచిస్తున్నాయి. మెజారిటీ నియోజకవర్గాల్లో చంద్రబాబు దూరదృష్టి గురించి చర్చ సాగుతోంది. అంతేకాదు.. ఆయన వస్తే.. రాష్ట్రంలో అబివృద్ధి జరుగుతుందనే విషయంపై ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారట.ఇక, పవన్ వస్తే.. అవినీతిని ప్రశ్నించడంతోపాటు.. ప్రభుత్వం క్రియాశీలకంగా పనిచేయడంతోపాటు.. కొన్ని విషయాలలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఆయన దోహదపడతారనే చర్చ సాగుతున్నట్టు వైసీపీ



గుర్తించింది. అయితే.. ఇదే సర్వేలో మోడీపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్టు తెలిసి వైసీపీ నాయకులు అంటున్నారు. పురందేశ్వరి ఇమేజ్ జీరోగా కనిపించిందని చెబుతున్నారు.ఇక, కూటమి పరంగా మాత్రం ప్రజల్లో సానుకూలత ఉందంటూ తెలుస్తోందని పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎలా చూసుకున్నా.. వ్యక్తుల బలంతోనే కూటమిపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాదనేది వైసీపీ గ్రహించిందనేది సారాంశం. దీనికి తగిన విధంగా వైసీపీ ప్లాన్ చేసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఎలా ముందుకు సాగుతారో చూడాలి.

# రేవంత్ ఇంత ధైర్యం చేస్తారా ?



హైదరాబాద్, పార్లమెంటు ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పెద్ద సాహసం చేయబోతున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. రేవంత్ చేయబోయే సాహసం పది కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించేందుకు రెడీ అయ్యారట. పది కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఎవరిని నియమిస్తేనే తన ప్రతిపాదనను ఆల్రెడీ ఏఐసీసీ పెద్దలకు పంపించారట. అక్కడి నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే కార్పొరేషన్లకు చైర్మన్లను అందించారని సమాచారం. ఈ ఛైర్మన్లుగా రేవంత్ ఎంపిక చేసిన పేర్లలో ఎక్కువగా మొన్న ఎన్నికల్లో పోటీకి అవకాశం లేని వారు పార్టీ వర్గాలకు సంబంధించిన సమాచారం. నిజానికి కార్పొరేషన్ల భర్తీని పార్లమెంటు ఎన్నికల తర్వాత మాత్రమే చేయాలని ఒకప్పుడు రేవంత్ అనుకున్నారు. ఎన్నికలకు ముందు ఛైర్మన్లను భర్తీ చేస్తే పదవులు ఆశించి రానివాళ్ళు వ్యతిరేకమవుతారని అనుకున్నారు. పార్టీకి వ్యతిరేకంగా తయారయ్యే నేతలతో పార్లమెంటు ఎన్నికల్లో పార్టీకి నష్టం తప్పదని అంచనా వేశారు. ఎందుకంటే ప్రతి పోస్టుకు పదిమంది ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఛైర్మన్ గా ఒక్కళ్ళని మాత్రమే నియమించే పరిస్థితిలో మిగిలిన తొమ్మిది మందిలో చాలామందికి వ్యతిరేకమయ్యే అవకాశం ఉంది. సరిగ్గా పార్లమెంటు ఎన్నికలకు ముందు ఇలాంటి కంపంతా పార్టీకి అవసరమా అని రేవంత్ మొదట్లో అనుకున్నారు. పార్టీలో సీనియర్లు కూడా ఇదే సమయంలో రేవంత్ కు చెప్పారు. అందుకనే పార్లమెంటు ఎన్నికల్లో నేతల పనితీరు ఆధారంగానే కార్పొరేషన్ల ఛైర్మన్‌లతో పాటు ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉందని చెప్పారు. అలాంటిది సడెన్ గా ఇపుడు పది కార్పొరేషన్లకు ఛైర్మన్లను ఎందుకు నియమించాలని అనుకున్నారో అర్థంకావటం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో సామాజిక వర్గాల సమీకరణలనే ప్రతి సందర్భంలోనూ అనుసరించాలని డిసైడ్ అయ్యారు. మంత్రివర్గ కూర్పు, ప్రభుత్వ సలహాదారుల నియామకం, రేపాటి పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ఇలా ఏది తీసుకున్నా సామాజిక వర్గాల సమతూకాన్ని రేవంత్ పాటిస్తున్నారు. యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ విభాగాల చైర్మన్లు, సీనియర్లంతా కాంగ్రెస్, నామినేటెడ్ పోస్టులను ఆశిస్తున్నారు. మరి రేవంత్ రెడ్డి చేస్తున్న సాహసం ఎలా ఉంటుందో చూడాలి.

# ఇవే బిజెపి అవినీతి వ్యూహాలు...

ఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్స్ డేటా బిజెపి "అవినీతి వ్యూహాలను" బహిర్గతం చేసిందని కాంగ్రెస్ శుక్రవారం ఆరోపించింది. కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేసే కంపెనీల రక్షణ కోసం, కిక్‌బ్యాక్‌లు చేయడం వంటి క్విడ్ ప్రోకో విధానాలను బిజెపి అమలు చేస్తుందని తెలుస్తోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ యూనిక్ బ్యాండ్ ఐడి నంబర్లను డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బ్యాండ్స్ విడుదలపై జరిగిన జాప్యంపై విచారణ చేపట్టాలని ఎక్స్ ద్వారా పోస్ట్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడంలో బిజెపి నాలుగు అవినీతి వ్యూహాలను అమలు చేసిందని రమేష్ పేర్కొన్నారు. అందులో ఒకటి క్విడ్ ప్రోకో. ఎలక్టోరల్ బ్యాండ్‌లను విరాళంగా ఇచ్చిన కంపెనీలు, ఆ తర్వాత ప్రభుత్వం నుండి భారీ ప్రయోజనాలను పొందిన సందర్భాలు చాలా ఉన్నాయి. మేఘా ఇంజనీరింగ్ %డ% ఇన్‌ఫ్రా రూ. 800 కోట్లకు పైగా ఎన్నికల బ్యాండ్లు ఇచ్చింది. ఏప్రిల్ 2023లో వారు రూ. 140 విరాళంగా ఇచ్చారు. నెల రోజుల తరువాత వారికి రూ. 14,400 కోట్ల థానే–బోరివలి ట్విన్ టన్నెల్ ప్రాజెక్ట్‌ను బిజెపి ప్రభుత్వం అప్పగించింది. జిందాల్ స్టీల్ అండ్ పవర్ (7 అక్టోబర్ 2022న) రూ.25 కోట్ల బ్యాండ్‌లను అందించగా, కేవలం మూడు రోజుల తర్వాత (10 అక్టోబర్ 2022న) గారే పాల్మా బొగ్గు గనిని పొందారని రమేష్ పేర్కొన్నారు. హఫ్తా వసూలీ అనేది బిజెపి మరో అవినీతి వ్యూహమని చెప్పారు. కంపెనీలపై ఈడీ/సిబిఐ/ఐటి దాడులు చేసి, వాటి నుండి కంపెనీల రక్షణ కోసం విరాళాలు కోరడమే హఫ్తా వసూలీ అని పేర్కొన్నారు. ఇలా మొదటి 30 మంది దాతలలో



కనీసం 14 మంది దాడి చేయబడ్డారని రమేష్ గుర్తింపు.ఫ్యూచర్ గేమింగ్ %డ% హోటల్స్ రూ. 120 కోట్లకు పైగా విరాళం అందించిందని, ఇది ఇప్పటివరకు ఉన్న డేటాలో అతిపెద్ద డేటాగా నిలిచిపోయింది. 2022, ఏప్రిల్ 2న ఈడీ దాడులు చేస్తే, 5 రోజుల తరువాత(ఏప్రిల్ 7న) రూ. 100 కోట్ల ఎలక్టోరల్ బ్యాండ్‌లను విరాళంగా బిజెపికి ఇచ్చారని రమేష్ పేర్కొన్నారు.2023 డిసెంబర్‌లో షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌పై ఐటీ శాఖ దాడులు చేసి, 2024 జనవరిలో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.40 కోట్లు విరాళంగా ఇచ్చిందని రమేష్ పేర్కొన్నారు.హెటెరో ఫార్మా, యశోద హాస్పిటల్ వంటి అనేక కంపెనీలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాలు ఇచ్చాయని కాంగ్రెస్ నేత రమేష్ పేర్కొన్నారు.

# పెద్దపల్లి టిక్కెట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ



పెద్దపల్లి, పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత కాంగ్రెస్‌లో చేరినా ఎందుకనో కాంగ్రెస్ జాబితాలో ఆయన పేరు చోటు చేసుకోలేదు. ఆయన కాంగ్రెస్‌లో టిక్కెట్ హామీ పొందిన తరవాతనే చేరారని అంటున్నారు. ఇప్పటికే పలు స్థానాల్లో అభ్యర్థలను ప్రకటించిన కాంగ్రెస్ పెద్దపల్లి సహా పలు సీట్లపై ఇంకా వివరాలు వెల్లడించలేదు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయనున్న తమ అభ్యర్థులను బీఆర్ఎస్, బీజేపీలు ఇప్పటికే ప్రకటించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇంతవరకు తేల్చకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొన్నది. రాష్ట్రంలో పెద్దపల్లితో పాటు నాగర్‌కర్నూల్, వరంగల్ నియోజకవర్గాలను షెడ్యూల్ కులాలకు చెందిన వారికి రిజర్వు చేయడంతో కుల సమీకరణాల దృష్ట్యా ఏయే సామాజిక వర్గానికి ఈ మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేయాలనే విషయమై పార్టీ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతున్నది. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు పలువురి నాయకుల పేరిట పార్టీ పరంగా క్షేత్రస్థాయిలో సర్వే కూడా చేయించినట్లు సమాచారం. ఇప్పటికే ఇక్కడినుంచి పార్టీ టికెట్ ఆశించిన టీపీసీసీ కార్యదర్శి, నేతకాని సామాజిక వర్గానికి చెందిన గొమాసే శ్రీనివాస్ నేత తనకు టికెట్ రాదని గమనించి బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన మూడు రోజులకే బీజేపీ టికెట్ సాధించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. ఇకపోతే నాగర్ కర్నూలులో బిఎస్పీకి బిఆర్ఎస్ మద్దతుగా నిలిచింది. బిఎస్పీకి హైదరాబాద్, నాగర్ కర్నూలు సీట్లు కేటాయించారు. వరంగల్‌లో కూడా బిఆర్ఎస్ అభ్యర్థిని కెసిఆర్ ప్రకటించారు. మూడు ఎస్సీ నియోజకవర్గాలకు ఇక సీట్లు పూర్తియనట్లే. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలు పర్యటిస్తూ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను కలుస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదు. పెద్దపల్లి టికెట్‌ను మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికే ఇవ్వాలంటూ ఆ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. పలు వేదికల మీద నుంచి వాళ్లు గళం విప్పుతున్నారు. ఈనెల మొదటి వారంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున డప్పుల ర్యాలీ నిర్వహించారు. తాజాగా పెద్దపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు.మూడు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. దీంతో పార్టీ టికెట్ ఎవరికి వచ్చినా గెలుపు నల్లేరు మీద నడకేనని భావిస్తున్న ఆశావహులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వివేక్ తనయుడు గడ్డం వంశీకృష్ణ, నేతకాని సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ డాక్టర్ పి సుగుణకుమారి, పార్టీ నాయకులు ఊట్ల వరప్రసాద్, ఆసంపల్లి శ్రీనివాస్, గజ్జెల కాంతం, పెర్క శ్యామ్ తదితరులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వరంగల్, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల్లో ఏ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇస్తారో, దానిని బట్టి ఇక్కడ అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేత ఆ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. ఆయన కూడా పార్టీ టికెట్ కోసం సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తున్నారు. గడ్డం వివేక్ తన కుమారుడికి టికెట్ ఇప్పించుకునేందుకు పార్టీ అధిష్ఠానంపై తీవ్ర ఒత్తిడి తీసుకవస్తున్నట్లు సమాచారం. వంశీకృష్ణకే టిక్కెట్ ఇచ్చే విషయమై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్నారని ప్రచారం జరుగుతున్నది. పార్లమెంట్ ఇన్‌చార్జ్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాత్రం మాజీ ఎంపీ సుగుణకుమారి అభ్యర్థిత్వంపై మొగ్గు చూపుతున్నారని తెలుస్తున్నది. ఊట్ల వరప్రసాద్, ఆసంపెల్లి శ్రీనివాస్‌లు కూడా శ్రీధర్‌బాబు ఆశీస్సుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంపీ వెంకటేశ్ నేతకు టికెట్ ఇప్పించేందుకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పట్టుబడుతున్నట్లు సమాచారం. పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని అభ్యర్థిని ఎంపిక చేసే నిర్ణయాన్ని అధిష్ఠానానికే వదిలేసినట్లు తెలుస్తున్నది. అభ్యర్థి ఎవరనేది ఇప్పటి వరకు తేల్చకుండా పార్టీ అధిష్ఠానం జాప్యం చేస్తుండడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొన్నది. అలాగే మిగతా సీట్లపైనా స్పష్టత రావాల్సి ఉంది.

# ఒంగోలు బరిలో హేమాహేమీలు..

అమరావతి, ఆ పార్లమెంట్ సెగ్మెంట్‌కు ఇద్దరు బలమైన నేతలు బరిలోకి దిగడంతో పొలిటికల్ హీట్ రోజురోజుకీ పెరుగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం ఆ స్థానాన్ని రెండుసార్లు %జూ% కైవసం చేసుకుంది. ఈసారి మాత్రం తామే పాగా వేయాలని టీడీపీ యత్నిస్తోంది. వైసీపీ హ్యాట్రిక్ సాధించే విధంగా ప్రణాళిక రచిస్తోంది. ఇంతకూ ఆ ఎంపీ సెగ్మెంట్ ఎక్కడ? ఎందుకంత ప్రస్టేజస్‌గా మారింది.ఒంగోలు పార్లమెంట్ స్థానంలో టీడీపీ, వైసీపీ నుంచి హేమాహేమీలు బరిలో దిగుతున్నారు. YCP అభ్యర్థిగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, టీడీపీ నుంచి సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి బరిలో తలపడుతున్నారు. కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఒంగోలు పార్లమెంట్ స్థానంలో రాష్ట్ర విభజన తర్వాత.. వైసీపీ రెండుసార్లు జెండా ఎగురవేసింది. ఇప్పటికే రంగంలోకి దిగిన చెవిరెడ్డి అండ్ టీమ్.. పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. పార్లమెంట్ పరిధిలో పరిస్థితులను బేరీజు వేసుకుని.. వారు ప్రచారం చేసుకుంటున్నారు. చిన్న చిన్న కాంట్రాక్టుదారులకు, ప్రభుత్వం నుంచి బిల్లులు రాని నేతలకు.. చెవిరెడ్డి సొంతనిధులు పంపిణీ చేస్తూ అసమ్మతి క్యాడర్‌ను.. తన వైపు తిప్పుకుంటున్నారని వార్తలు గుప్పుమంటున్నాయి. ఈసారి ఎన్నికల్లో బలమైన అభ్యర్థులైన చెవిరెడ్డి, మాగుంట రంగంలోకి దిగటంతో ఒంగోలు పాలిటిక్స్ హీట్ పెంచుతున్నాయి.ఇటు.. మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లాలో 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉంది. పార్లమెంట్ పరిధిలో మంచి పరిచయలూ ఉన్నాయి. ఎంపీ మాగుంట తనయుడు రాఘవరెడ్డి టీడీపీ నుంచి ఈసారి ప్రత్యక్ష రాజకీయాలోకి దిగుతున్నారు. మాగుంట రాకతో పార్టీకి కొండంత బలం వచ్చిందని టీడీపీ భావిస్తున్నట్లు సమాచారం. 2019 తర్వాత ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా ఎవరూ లేక.. టీడీపీ సందిగ్ధంలో పడింది. మాగుంట రాకతో పార్టీ విజయం ఖాయమనే భావనలో అధిష్టానం ఉందట. తొలిసారి బరిలో నిలుస్తున్న మాగుంట రాఘవరెడ్డి.. చెవిరెడ్డిని ఓడించడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. స్థానికేతరులైన చెవిరెడ్డిని చిత్తుగా ఓడించేందుకు ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో




గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల్లో వైసీపీ ఆధిపత్యానికి ఎలాగైనా గండి కొట్టి తీరాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి భావిస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో తన కుటుంబంపై ప్రత్యర్థి పార్టీలు విమర్శలు చేసిన దాఖలాలు లేవనే విషయాన్ని చెప్పుకుంటున్నారు. తాను ఓటమిపాలైన సందర్భంలోనూ గెలిచిన అభ్యర్థిని కలిసి అభినందన తెలిపానని.. రాజకీయాల్లో శత్రువులుండరనేది మాగుంట వాదనగా ఉంది. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడ్డుపరిస్థితులు ఎదుర్కొన్నానని మాగుంట చాలాసార్లూ తన అనుచరుల వద్ద అన్నట్లు సమాచారం.మార్కాపురం వైసీపీ సమన్వయకర్త, గిద్దలూరు సిటింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు.. గతంలో మాగుంటపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రకాశం జిల్లాకు ఆయన ఏమి చేశారో చెప్పాలని సవాల్ కూడా విసిరారు. వ్యాపారాల కోసం పార్టీలు మారతారంటూ గుప్పించిన విమర్శలు ఈ ఎన్నికల్లో.. ఏ మేరకు ప్రభావం చూపుతాయనేది ఆసక్తిగా మారింది. మార్కాపురం అసెంబ్లీ బరిలో అన్నా రాంబాబు ఉన్నారు. ఆయన్ను ఓడించాలని మాగుంట తీవ్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ ఓటు బ్యాంక్‌కు చెక్ పెట్టాలని వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారట. రెండు ప్రధాన పార్టీలూ ఈ సీటు కైవసం చేసుకునేందుకు అన్ని అవకాశాలనూ వదలటం లేదు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com